

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 25 ఫిబ్రవరి 2026 | 18 పేజీలు


### ఇంటర్ పరీక్షలను

# కట్టుదిట్టంగా నిర్వహించాలి

- సీఎస్ కె.రామ కృష్ణ రావు
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో




### పేదరికపు కోరల్లో

# శిశు విక్రయాల దందా..

- మధ్యవర్తుల మాయాజాలం!



సూర్య కాల్వ శ్రీరాంపూర్

చిన్న చిన్న పనులు చేస్తూ తక్కువ ఆదాయంతో పేదరికం అనుభవిస్తున్న కుటుంబాలు మధ్యవర్తుల సహాయంతో శిశు విక్రయాల దందా కొనసాగిస్తు న్నారు. తొలుత సంతానం లేని కుటుంబాల యొక్క వివరాలు సేకరించి బేరం కుదుర్చుకొని తల్లిదండ్రుల నుంచి పిల్లలను తీసుకెళ్తున్నారు. మారుమూల ప్రాంతాల నుండి వచ్చి వివిధ గ్రామాల బయట ఆవాసాలు ఏర్పాటు చేసుకుని చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవించే కొన్ని పేదరికపు కుటుంబాలు తక్కువ సంపాదన అధిక సంతానం తదితర కారణాల వల్ల తమ శిశువులను విక్రయిస్తున్నారు. 2లో



# జనజీవన స్రవంతిలోకి...

# దేవ్ జీ.. సంగ్రామ్

- తెలంగాణ డీజీపీ సమక్షంలో నలుగురు సీనియర్ నాయకుల లొంగుబాటు

సూర్య ఉమ్మడి కరీంనగర్ బ్యూరో



తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మా దాదా, CCM & | మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, CCM

నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన నలుగురు అత్యంత సీనియర్ నాయకులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగుబాటు చేసిన వారిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM) తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM) మల్ల రాజి రెడ్డి ఏ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కా రావు @ దామోదర్ @ జగన్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM) నూనె నర్సింహ రెడ్డి @ గంగన్న @ సన్ను దాదా ఉన్నారు. తిపిరి తిరుపతి 44 సంవత్సరాలు, మల్ల రాజి రెడ్డి 46 సంవత్స రాలు, బడే చొక్కా రావు 28 సంవత్సరాలు, నూనె నర్సింహ రెడ్డి 36 సంవత్సరాలు అజ్ఞాతంలో పనిచేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి.ఈ లొంగుబాటుతో సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సంస్థాగత నిర్మాణం నిర్వీర్యమైందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానాలపై విశ్వాసంతో ప్రధాన జనజీవనంలోకి వచ్చిన వారిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 7లో

# వివాహితపై అత్యాచారయత్నం...???

- ఆలస్యంగా వెలుగులోకి... - రామడుగు మండలం వెదిరలో ఘటన...



సూర్య రామడుగు

రామడుగు మండలం వెదిర గ్రామంలో ఓ వివాహితపై అత్యాచారయత్నం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. వివరాలలోకి వెళితే రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన ఓ వివాహిత తన తల్లి ఇంట్లో కొద్దిరోజుల నుండి ఇక్కడే నివసిస్తుంది. కాగా ఈనెల 16న తన తల్లి గారిల్లు ఇంటి బయట వివాహిత తన కూతురుతో కలిసి నిద్రిస్తున్న సమయంలో 17న తెల్లవారుజామున ఇదే గ్రామానికి చెందిన అహ్మద్, సత్యనారాయణ, మరో గుర్తు తెలియని వ్యక్తి కలిసి వివాహితను లైంగికంగా వేధించి గ్యాంగ్ రేప్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు ఈనెల 22న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# పేదరికపు కోరల్లో శిశు విక్రయాల దందా..

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గర్భ ధారణ నుండి ప్రసవం వరకు ఖర్చు అంత శిశువును తీసుకునేవారే భరిస్తామని ఒప్పందంతో ఈ దందా సాగిస్తున్నారు. ఇందులో ఆడపిల్లల కంటే మగ పిల్లలకి డిమాండ్ ఉన్నదని వారి కోసం ఎంతైనా చెల్లించడానికి ముందుకు వస్తున్నారని తెలుస్తుంది. ఇటీవల కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్ద రాత్పల్లిలో జరిగిన సంఘటనలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. శిశు విక్రయాలు జరిగిన నాలుగు కుటుంబాలలో ఒక కుటుంబం పారిపోగా మిగిలిన మూడు కుటుంబాల పిల్లలను వారి తల్లిదండ్రుల వద్ద కు చేర్చామని సంబంధిత అధికారులు తెలియజేశారు. శిశు విక్రయాల దందా చేసే వారి పట్ల కఠిన చర్యలు చేపడతామని అధికారులు



హెచ్చరిస్తున్నారు.

**- పిల్లలు లేని దంపతుల వ్యథ.. ప్రభుత్వ భరోసా ఏది?**

ఈ సంఘటన ద్వారా మరొక కోణంలో పిల్లలు లేని దంపతుల యొక్క స్థితిని మానవత్వం తో ఆలోచించవలసిన అవసరం ఉంది. వృద్ధాప్య దశలో బ్రతుకుపై భరోసా లేక ఆనందానికి ఆశ లేక రైల్వే స్టేషన్లలో, బస్సు స్టేషన్లలో భిక్షాటన చేస్తూ కొందరు జీవిస్తుంటే మరి కొందరు వృద్ధాశ్రమాల్లో ఆశ్రయం పొందుతూ జీవిస్తున్నారు. వీరిని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చూడవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో 2024 మరియు 2025 కుల గణన సర్వే ప్రకారం ఒక కోటి 12 లక్షల 15వేల134 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో 10 నుండి 15% పిల్లలు లేని కుటుంబాలు ఉన్నాయి. అంటే దాదాపుగా 11 లక్షల నుండి 16 లక్షల వరకు ఉన్నాయి. ప్రభుత్వం పేదవారి కోసం కోట్లు ఖర్చుపెట్టి ఎన్నో సంస్కరణ పథకాలు ఇస్తున్నాయి. అలాగే వీరి కోసం ప్రత్యేకమైన భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి అంతిమ క్షణంలో ఆనందంగా జీవించేటట్లు భరోసా ఇవ్వాలి. దీనికోసం ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

## స్వచ్ఛ ధర్మపురి....స్వచ్ఛ గోదావరి"....

# లక్ష్యంతోనే ముందడుగు

**- గోదావరి పవిత్రను కాపాడే ప్రయత్నంలో మొదటి అడుగు**

**- పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు..**

**- ఈనెల 27న పుష్కర ఏర్పాట్లపై ధర్మపురికి రానున్న కన్సల్టెన్సీ ప్రతినిధులు..**

**- అన్ని వర్గాల ప్రజలు సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి అడ్లూరి విజ్ఞప్తి**

**సూర్య ధర్మపురి:**

గోదావరి నది పవిత్రతను కాపాడలనే లక్ష్యంతో 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాము తీసుకున్న ఈ నిర్ణయానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించి గోదావరి పవిత్రతను కాపాడే బాధ్యతలో భాగస్వాములు కావాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మపురి మున్సిపాలిటీకి కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం గోదావరి నది పవిత్రతను కాపాడేందుకే "స్వచ్ఛ ధర్మపురి".. "స్వచ్ఛ గోదావరి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నారని అన్నారు. ధర్మపురి పవిత్రత పెంపొందించడంతో పాటు గోదావరి పవిత్రత కాపాడాలని లక్ష్యంతో తాము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. గోదావరి నది స్వచ్ఛతను కాపాడడానికి పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. గోదావరి పవిత్రత కోసం స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు ముందుకు వచ్చి ప్రతిరోజు స్వచ్ఛ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి కోరారు. ధర్మపురి లో పుట్టి పెరిగిన వారు ఇక్కడి రుణం తీర్చుకోవడానికి ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు పాల్గొనాలని మంత్రి కోరారు. గోదావరి నది పవిత్రతను కాపాడడానికి భక్తులు సైతం సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. భక్తులు తమ వెంట తీసుకువచ్చిన పాత బట్టలు ఇతర వస్తువులు సూచించిన ప్రదేశాల్లో వేయాలని గోదావరి నీటిలో వేయడం వలన నది కలుషితం అవుతుందని మంత్రి అన్నారు.

ఈనెల 27న ధర్మపురికి కన్సల్టెన్సీ ప్రతినిధులు.. 2027 జూన్ లో జరిగే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఇప్పటి నుండి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురిలో చేపట్టే అభివృద్ధి పనుల అంచనాలు తయారు చేయడానికి ఈనెల 27న ప్రభుత్వం నియమించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు వస్తున్నారని మంత్రి తెలిపారు. ధర్మపురి పట్టణ ప్రజలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అనేక సంవత్సరాలుగా ధర్మపురి బ్రాహ్మణులు, అగ్రహారం పెద్దలు తమ అమూల్యమైన సలహా సలహాలు, సూచనలు అందించాలని మంత్రి కోరారు. ధర్మపురి పట్టణంలో మిగిలి ఉన్న డ్రైనేజీ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి లోని డంపింగ్ యార్డ్ సమస్యకు ఒక పరిష్కారం త్వరలోనే



చూపిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**మంత్రి సహకారంతో ముందుకు సాగుతాం**

**- మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి..**

మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ మంత్రి అందించిన స్ఫూర్తితోనే తాము 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మొదటి రోజు సుమారు 100 మంది స్వచ్ఛందంగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారని ఆమె తెలిపారు. స్వచ్ఛ గోదావరి కార్యక్రమాన్ని మంత్రి సహకారంతో 365 రోజులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, ధర్మపురి ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ధర్మపురి తహసీల్దార్ శ్రీనివాస్, ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టనున్న నూగిళ్ళ మల్లయ్య

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నూగిళ్ళ మల్లయ్య బుధవారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించ నున్నారు. ఉదయం 9:00 గంటలకు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ (గది సంఖ్య 207) లో బాధ్యతలు స్వీకరించరున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సీనియర్ నాయకులు 21వ వార్డు కౌన్సిలర్ అయిన నూగిళ్ళ మల్లయ్యను చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. దీంతో బుధవారం అధికారికంగా చైర్మన్ ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు.





## ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## యువకుడి ఆత్మహత్య.

**- జీవితంపై విరక్తి చెంది బావిలో దూకిన యువకుడు.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కొండాపూర్ గ్రామానికి చెందిన దురిశెట్టి రమేష్ (24)అనే యువకుడి మృతదేహం కొండాపూర్ గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో మంగళవారం లభ్యమైంది. వివరాల్లోకి వెలితే జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు వ్యవసాయ బాలు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...మృతుడు రమేష్ సోమవారం సాయంత్రం ఇంటి దగ్గర ఫోన్ పెట్టి ద్విచక్ర వాహనంపై బయటికి వెళ్ళాడని సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల అక్కడ ఇక్కడ వెతికిన కుటుంబ సభ్యులకు ఎక్కడ ఆచూకీ లభించకపోవడంతో చివరికి ఓ రైతు వ్యవసాయ భావి వద్ద ద్విచక్ర వాహనం,చెప్పులను గుర్తించినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్ వెంటనే చిగురుమామిడి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తమ సిబ్బందితో వచ్చి ఫైర్ ఇంజన్ సిబ్బంది,రెస్క్ టీం సహాయంతో బావిలో గాలిపు చర్యలు చేపట్టగా రమేష్ మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతుడు రమేష్ గత 15రోజులుగా తీవ్ర మానస్థాపంతో ఉంటూ జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు సోదరుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టంకు తరలించినట్లు చిగురుమామిడి ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు. మృతుడి ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. పేద కుటుంబానికి చెందిన యువకుడు రమేష్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని,ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని,క్షణకావేశంలో యువత ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్,ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్‌లు తెలిపారు.

# మొగి పురుగు ముప్పు - ఎండిపోతున్న తాటి చెట్లు

**- ఉపాధి కోల్పోతున్న గీతకార్మికులు**

**సూర్య, కోనరావుపేట**

ఒకప్పుడు కుండల కొద్దీ కల్లు కార్చిన తాటిచెట్లు, ఇప్పుడు మొగి పురుగు బారిన పడి కళ్లముందే ఎండిపోతున్నాయి. కోనరావుపేట మండలంలో వరుసగా తాటి చెట్లు ఎండిపోవడంతో గీతకార్మికుల జీవనోపాధి సంక్షోభంలో పడింది. దశాబ్దాలుగా సాగిస్తున్న కులవృత్తి క్రమంగా అంతరించిపోతుందేమోనన్న ఆందోళన గీతన్నల్లో నెలకొంది. ప్రాజెక్టు పేరుతో మల్కపేట రిజర్వాయర్ నిర్మాణం రియల్ ఎస్టేట్ వెంచర్లు, భారీ విద్యుత్ లైన్ల ఏర్పాటు,బీడు భూములను సాగులోకి మార్చడం వంటి కారణాలతో తాటి వనాలు ఇప్పటికే తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో తాజాగా మొగి పురుగు దాడి మరింత ప్రమాదాన్ని



మోస్తోంది. ధర్మారంతో పాటు పలు గ్రామాల్లో వందల సంఖ్యలో తాటి చెట్లు పురుగు కారణంగా ఎండిపోయినట్లు గీతకార్మికులు చెబుతున్నారు. మొగిలోకి చొరబడిన మొగి పురుగు చెట్టును లోపల నుంచి కుళ్లగొట్టి కొద్ది రోజుల వ్యవధిలోనే మొగి విరిగేలా చేస్తోందని వారు వివరిస్తున్నారు. మొగి విరిగిన వెంటనే కల్లు తీయడం ఆగిపోతుండటంతో రోజువారీ ఆదాయం పూర్తిగా నిలిచిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని, అప్పుల పాలవుతున్నామని గౌడన్నలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పురుగు నివారణకు శాస్త్రీయ చర్యలు చేపట్టాలని, గీతకార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో తాటి ఈతవనాలు విస్తృతంగా పెంచి గీత వృత్తిని రక్షించాలని కోరుతున్నారు. తక్షణ చర్యలు లేకపోతే తాటి వనాలతో పాటు గీత కార్మికుల జీవితం కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని గీత కార్మికులు వాపోతున్నారు.

# న్యాయవృత్తిలో మహిళా గర్జన



**- వేములవాడ బార్ అసోసియేషన్‌లో నాలుగు ప్రత్యేక పదవులు - కొత్త అధ్యాయానికి 'బార్' శ్రీకారం**

**సూర్య, వేములవాడ**

న్యాయవాద రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా వేములవాడ న్యాయవాదుల సంఘం ఒక అద్భుతమైన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. మహిళా న్యాయవాదులకు సంఘం కార్యవర్గంలో సముచిత స్థానం కల్పిస్తూ అధ్యక్షుడు గుడిసె సదానందం ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను గౌరవిస్తూ, మహిళా న్యాయవాదులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ వినూత్న తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సంఘం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లైబ్రరీ సెక్రటరీ, మహిళా ప్రతినిధి, సీనియర్ ఈసీ మెంబర్, జూనియర్ ఈసీ మెంబర్ వంటి నాలుగు కీలక పోస్టులను మహిళలకే కేటాయిస్తూ కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకు పోతున్న తరుణంలో, న్యాయవాదుల సంఘాల్లో కూడా వారి గళం బలంగా వినిపించాలనీ, ఈ నిర్ణయం ఇతర బార్ అసోసియేషన్లకు ఒక దిక్సూచిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సంఘ కార్యకలాపాలలో మహిళల ప్రాతినిధ్యం పెరగడం వల్ల అసోసియేషన్ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో వేములవాడ మహిళా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవుల కేటాయింపు తమలో నూతన ఉత్తేజాన్ని నింపిందని, వృత్తిపరంగా ఎదిగేందుకు ఇది గొప్ప అవకాశమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి. సత్యనారాయణ రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భేటీ

**- అభివృద్ధి పనులకు నిధుల మంజూరికి వినతి**

**సూర్య, వేములవాడ**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్ ఆది శ్రీనివాస్‌ను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై ఆశీర్వాదం అందించారని విప్ పేర్కొన్నారు. వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విప్ ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

## ఫిక్స్ వేతనం రూ. 18 వేలు చెల్లించాలి

**- ఆశ వర్కర్లు**

**సూర్య, తంగళ్లపల్లి**



ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు చెల్లించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశ వర్కర్లు మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సోమవారం రోజున పోలీసుల నుంచి పర్మిషన్ తీసుకొని హైదరాబాద్‌కు ధర్నాకు వెళుతున్న తమను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చెప్పి ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని భారం పెంచినప్పటికీ తమకు వేతనం మాత్రం సరిగా ఇవ్వడం లేదన్నారు. అధికారంలోకి రాకముందు ఆశ వర్కర్లకు రూ 18 వేలు ఫిక్స్ వేతనం ఇస్తానని అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా తమకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు చెల్లించి తమ డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు హెప్సి, మానస, గౌతమి, వనిత, వై. లక్ష్మి, వై. లావణ్య, అఫీజా, శృతి, ఎస్. లక్ష్మి, టీ. లావణ్య పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**- స్వీట్ సూపరిండెంట్ మోహన్ కుమార్**

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో నేటి నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసి నట్లు సిప్ సూపరిండెంట్ మోహన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 100 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 128 మంది మొత్తం 228 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కాల నిర్ణయ ప్రకారం పరీక్షలు జరుగుతాయని పరీక్ష సమయానికి 45 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని సీసీ కెమెరాల నిఘాలో విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉంటుందని పరీక్ష కేంద్రంలో ప్రథమ చికిత్స వైద్య సదుపాయం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారి మధువాని, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన

**- బోయినపల్లి మోడల్ స్కూల్‌లో షీ టీమ్...**

**- సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...**

**సూర్య, బోయినపల్లి**



జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో చట్టం,షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ తెలంగాణా మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బోయినపల్లిలో షీ టీమ్ బృందం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 8712656425కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు. షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు ప్రిన్సిపాల్ రఘునాథ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్యాక్స్ మాజీ డైరెక్టర్ కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటకు చెందిన కట్ట పోచయ్య ప్యాక్స్ మాజీ డైరెక్టర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని గౌడ సంఘం అధ్యక్షులు కొయ్యడ రాజయ్య,ఉపాధ్యక్షులు అంతటి రమేష్, మాజీ ఎంపిటిసి కొయ్యడ బాస్కర్, తదితరులు మంగళవారం పరామర్శించారు. ఇల్లంతకుంట గౌడ సంఘ సభ్యులు 50 కిలోల బియ్యా న్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో అంతటి బాలయ్య,శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ లింగయ్య,సారా రమేష్, చందు, పరుశురాం పాల్గొన్నారు.

## జాబ్ మేళాను వినియోగించుకోండి

**సూర్య, గంభీరావుపేట**

కేజీ టు పీజీ విద్యాలయ ప్రాంగణంలో గల ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కెరీర్ గైడ్ ఇన్ సెల్ ఆధ్వర్యంలో జాబు మేళా నిర్వహించబడుతుందని కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. డిగ్రీ పూర్తి చేసుకుని, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో ఈ నెల 26 ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. 26 సంవత్సరాలు, ఆ లోపు వారు అర్హులని మరిన్ని వివరాలకు కళాశాల కెరీర్ గైడ్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ 9491598584, కంప్యూటర్ అధ్యాపకులు కృష్ణ ప్రసాద్ 9704118815సంప్రదించలన్నారు.




## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్లు పట్టివేత

**- ఎస్సై రమాకాంత్**

**- మండలంలో అనుమతులు లేకుండా ఇసుక మట్టి తలిస్తే కఠిన చర్యలు**

**సూర్య, బోయినపల్లి**



మంగళవారం రోజు తెల్లవారు జామున బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న రన్న సమాచారంతో చేరుకొని జెసిబి, రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. మండలంలో అక్రమంగా మట్టి ఇసుక తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

# ప్రకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - ఫిబ్రవరి చివర్లో రైతు భరోసా అందించాలి - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**

ఆరుకాలం కష్టపడి పండించిన పంట కోతకు వచ్చే దశలో పకృతి వైపరీత్యంతో అకాల వర్షం, ఈదురు గాలులతో పంట నష్టపోయిన మొక్క జొన్న, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఈదురు గాలులు,అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న, మామిడి పంటలను రాయికల్ మండలంలోని రామజిపేట్ గ్రామంలో మంగళవారం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు.కలెక్టర్, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు.అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా



వేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ పంట నష్ట భీమ పథకం అమలు లేనందున పకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేలు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ అంశం మాత్రమేనని తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మేలు కలిగే రైతు భరోసా నిధులు ఈనెల ఫిబ్రవరి చివర్లో విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డ కాబట్టి రైతుల పక్షాణ దృష్టి సాధించి దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు తంగేళ్ల రమేష్,ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్,దాసరి గంగాధర్,కడకుంట్ల నరేష్, మున్ను,ఎద్దండి లింగారెడ్డి,బాపురపు నర్సయ్య, కొమ్ముల ఆదిరెడ్డి, బత్తిని భూమయ్య, షాకీర్, మంద రమేష్, నాగరాజు,రాజీవ్,శివ,రాజారెడ్డి, హరీష్,సుదీర్, రాజేందర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కోరుట్ల చైర్‌పర్సన్

## - పట్టణాభివృద్ధికి అదనపు నిధుల విజ్ఞప్తి

**సూర్య, కోరుట్ల**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిసి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అదనపు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన తిరుమల వసంత గంగాధర్ కుటుంబ సమేతంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగారావులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి



ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థంగా వివరించాలని సూచించారు.చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి కృష్ణ రావు, జువ్వాడి శేఖర్‌లు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సేవలో ముందుండి పని చేస్తామని తెలిపారు. కోరుట్ల పట్టణంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కంకర వేశారు... రోడ్డు వేయడం మరిచారు

**సూర్య వెల్లటూర్**

కాంట్రాక్టర్ అసమర్ధతతో రోడ్డు నిర్మాణం ఆగిపోవడంతో ప్రయాణికులు,వాహనదారులు, గ్రామ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని వెంకటాపూర్ గ్రామ బస్ స్టాప్ నుంచి స్కూల్ వరకు దాదాపు 1.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి గ్రామీణ రోడ్డు అభివృద్ధి పథకం ద్వారా ప్రభుత్వం దాదాపు రూ.కోటి 40లక్షలు మంజూరు చేసింది. ఈ పనులు దక్కించున్న కాంట్రాక్టర్ రెండు నెలల క్రితం రోడ్డు పనులు ప్రారంభించారు.రోడ్డుకు ఇరువైపులా మట్టి తవ్వి కంకర పోసి నెలలు



గడుస్తున్నా రోడ్డు పూర్తి స్థాయిలో వేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నిత్యం రాత్రింబవళ్లు వెళ్లే గ్రామ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి వేళల్లో కంకర మీద ప్రయాణం చేయలేక ద్విచక్ర వాహన దారులు జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి.కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే రోడ్డు పనులు మధ్యలోనే వదిలేశారని పలువురు ఆరోపిస్తున్నారు. పశువులు కంకరపై వెళ్లడంతో డెక్కలు మెత్తబడి కుంటుకుంటు రావడం వంటివి జరుగుతున్నాయని గ్రామ రైతులు వాపోతున్నారు. సంభాధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని వెంకటాపూర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంభాధిత అధికారులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## జేఆర్‌ఎఫ్ అర్హత సాధించిన రామకృష్ణ అధ్యాపకురాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన జువాలజీ అధ్యాపకురాలు సౌమ్య కృష్ణ జేఆర్‌ఎఫ్ లైఫ్ సైన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 131 ర్యాంక్ సాధించి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు అర్హత పొందినారు. జేఆర్‌ఎఫ్ సాధించడం ఆనందంగా ఉందని, నిర్దిష్టమైన ప్రణాళికతో సాధన చేయడం ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అని అన్నారు.తన ఈ విజ యానికి ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, కళాశాల యజమాన్యం సిబ్బం దికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించిన సౌమ్యకృష్ణను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది అభినందించారు.

## వార్డులో సమస్యలు పరిష్కారానికి వినతి

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మూడవ వార్డులో సమస్యలు పరిష్కరించాలని,అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం వైఎంఎస్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. వార్డులో డ్రైనేజీ,రోడ్డు, నీటి సమస్యలు ఉన్నాయని,వార్డులో నూతన బోర్లు, డ్రైనేజీలు, రోడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించాలని. కాలనీలో దోమల బెడద నివారించేందుకు ప్రతిరోజు ఫాగింగ్ చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో బర్ల సూరి, బర్ల ప్రశాంత్, బర్ల అర్జున్, ఎర్ర మణిదీప్, తరి అక్షయ్, చర్లపల్లి పృథ్వి, అంతడ్పుల రాము, పత్రి విజయ్, వైఎంఎస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండే ఇంటర్ పరీక్షలు

### - ఐదు నిమిషాల ఆలస్యమైన పరీక్షకు అనుమతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి 30 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయని జిల్లా పరీక్షల కన్వీనర్ బి.నారాయణ తెలిపారు. అయితే విద్యార్థులు వారి హాల్ టికెట్‌లో సూచించిన కాలమానం ప్రకారం కంటే అరగంట ముందుగానే ఎగ్జామ్స్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా విద్యార్థి పరీక్షలకు ఐదు నిమిషాలలో లేటుగా వచ్చిన పరీక్ష హాల్లో అనుమతించాలని సెంటర్ల యాజమాన్యానికి సూచించడమైనది. జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం 7699 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 7424 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా విద్యార్థులను పరీక్ష హాలుకు అనుమతించాలని సూచించడమైనది. ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్ మేనేజ్మెంట్‌లు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని సూచించడమైనది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం ఉంటుంది, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లయితే టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు నేరుగా ఫోన్ చేయవచ్చు. టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది.

## స్టడీ సెంటర్ ఏర్పాటుకు వినతి

### - మంత్రి సానుకూలత

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మూడవ వార్డులో విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని మూడవ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు నరేష్ ధర్మపురిలో మంత్రిని కలిసి వార్డులో స్టడీ సెంటర్ ఏర్పాటు కు వినతి పత్రం అందజేసి అవశ్యకతను వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుపేద విద్యార్థులకు, యువత్‌కు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కౌన్సిలర్ విజ్ఞప్తి పై మంత్రి తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే ఆర్‌డీవో తో ఫోన్ లో మాట్లాడి, స్టడీ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి తగిన స్థలాన్ని పరిశీ లించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి త్వరితగతిన స్పందించడం పట్ల స్థానిక విద్యార్థులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు రాజ్యాంగ రక్షక దళ్ అధ్యక్షులు రేంజర్ల రాజేష్,సోమిడి సృజన్, ముతునూరి సురేష్, నరేష్, ఆనంద్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీని బహుకరించిన సర్పంచ్ సుజాత

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పోసాని పేట మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం సర్పంచ్ ఆకుల సుజాత – రాజేందర్ టీవీని బహుకరించారు. విద్యార్థుల సౌకర్యార్థం రూ: 20 వేల విలువ గల 43 ఇంచుల టివిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండేటి రవి కుమార్ కు అందించారు.ఈ సందర్భంగా సర్పంచికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గడ్డం రాజేందర్, వార్డు సభ్యులు తిరుపతి, అశోక్, బత్తుల అశోక్, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి,సంగీత తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య, సుల్తానాబాద్**

పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు 99 లక్షల 11 వేల 484 రూపాయలు విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని, పట్టణంలో ఉన్న కార్యాలయాలను పెద్దపల్లికి తరలించి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. సీఎం



రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో పెద్దపెల్లి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, హామీ ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామని అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తూ ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 70% సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం అందించారని అన్నారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని మహిళలకు ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, రైతు బీమా, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు తోపాటు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తాసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

### మంథనిలో ఘనంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి

## దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**సూర్య మంథని**



మంథనిలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మంథని మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదానం చేసి రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంథని మున్సి పల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, ఎల్లంకి వంశీ, పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ చైర్ పర్సన్ శ్రీరశీభట్ల సంతోషిని, రాష్ట్ర విద్యుత్ బోర్డ్ సభ్యుడు శశి భూషణ్ కాచే, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, పార్టీ సీనియర్ నాయకులు బండ కిషోర్ రెడ్డి, మంథని సత్యం, మంథని రాకేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు గారి ఆశయ సాదనలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తోడుగా, సోదరుడు శ్రీనుబాబు నియోజ కవర్గ ప్రజల కష్ట సుఖాలలో తోడు ఉంటున్నారని వారు గుర్తు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పని చేస్తూ,ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు దుద్దిల్ల శ్రీను బాబు అని అన్నారు. యువతకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడి పిస్తున్న నిస్వార్థ సేవకుడు శ్రీనుబాబు అని వారు కొనియాడారు.

### ముత్తారంలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనుబాబు నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, యూత్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, ఏఎంసీ ఉపాధ్యాక్షుడు మద్దెల రాజయ్య, మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు, నూనేటి క్రిష్ణ, గోవిందుల పద్మ, బుచ్చం రావు, కొండల్ రెడ్డి, విజయ్, సంపత్, వీరా చారి, ఆనంద్, శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతిని అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులా

### - బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి

**సూర్య ,సుల్తానాబాద్**



అవినీతి అక్రమాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్టిఏ ద్వారా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బయట పెడితే అక్రమ కేసులు పెట్టడం ఏంటని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి లో షబ్బీర్ అలీ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని న్యాయబద్ధంగా బయటపెట్టిన ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పై కేసులు పెట్టడం సరైనది కాదని, దానిని ప్రశ్నించేందుకు వెళుతున్న రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ను అడ్డుకొని గృహ నిర్బంధం చేయడం ఏమిటన్నారు. రాష్ట్రంలో 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు బిజెపి పార్టీ వారే ఉన్నారని ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని రానున్న 2029 లో బిజెపి అధికారంలోకి వస్తుందని అప్పుడు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో 9 సంవత్సరాలు బి.ఆర్.ఎస్ వ్యవహరించిన తీరుకు మించి ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పోలీసులు సైతం కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల పని చేస్తున్నారని అన్ని నోట్ చేసి పెట్టుకుంటున్నామని తిరిగి ఇంతకు ఇంత ఇరు పార్టీల వారు అనుభవించాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, మహేందర్, శంకరయ్య, వలస సాయి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

### 18వ వార్డు కౌన్సిలర్ ను సన్మానించిన మత్స్య శాఖ డైరెక్టర్ లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 18వ వార్డు నుండి గెలుపొందిన కొలి పాక సంపత్ ను జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ లు మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకలగా కలిసి, శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సామాన్య ప్రజల సమస్యల పట్ల అవగాహన ఉన్న సంపత్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. 18వ వార్డు అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషి స్తారని, మత్స్యకారుల సంక్షేమం కోసం కూడా కృషి చేయాలని వారు ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ వైస్ చైర్మన్ బొజ్జం సార య్య, డైరెక్టర్ లు బోయిరి శ్రీకాంత్, రేండ్ల కోటయ్య, సుజాత, పోషశీ,తాళ్ల తిరుపతి ఐలవేణి వీరస్వామి,చిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు విక్రయాల కేసులో ఏఎన్ఎం పద్మ అరెస్ట్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాత్ పల్లి గ్రామంలో ఇటీవల శిశు విక్రయాలు సంచలనం సృష్టించింది. దీనికి సంబంధించిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు శ్రీరాంపూర్ పోలీస్టేషన్ లో ఫిర్యాద్ చేయగా ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శిశు విక్రయాల విషయంలో ఏఎన్ఎం జక్కిన పద్మ పాత్ర ఉందని తేలడంతో అదుపులోకి తీసుకొని విచారించగా ఇద్దరు పిల్లలను అమ్మినట్లు ఒప్పుకోవడంతో అరెస్టు చేసి సుల్తానాబాద్ కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించడంతో కరీంనగర్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## కేశనపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ ముత్తారం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలు, సైబర్ భద్రతపై ప్రజలకు, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ వి.బి. ప్రసాద్ మాట్లాడుతూ.. ఖాతాదారులు తమ ఓటీపీ, సీవీవీ, ఏటీఎం పిన్ వంటి వివరాలు ఎవరికీ చెప్పకూడదని, అపరిచిత వాట్సాప్ లింక్స్ ఓపెన్ చేయవద్దని సూచించారు. ప్రభుత్వ పథకాలైన పీఎంజేజేబీవై (రూ. 436), పీఎంఎస్ బీవై (రూ. 20) ఇన్సూరెన్స్‌లను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని కోరారు. అలాగే బ్యాంక్ కొత్తగా ప్రవేశపెట్టిన 'సౌభాగ్య ఫిక్స్‌డ్ డిపాజిట' స్కీమ్ ద్వారా 333 రోజులకు 8.5శాతం వడ్డీ పొందవచ్చని, ఈ అవకాశం మార్చి 31, 2026 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. రైతులు తమ క్రాప్ లోన్స్, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశనపల్లి సర్పంచ్ పెగుడ తిరుమల కుమార్, కార్యదర్శి, సీఎలఎఫ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల రెండో దశ ఓరియంటేషన్ శిక్షణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి లోని మదర్ థెరి సా ఇంజినీరింగ్ కళాశా లలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహి ంచిన రెండో దశ 5 రోజుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగింపు సమావేశానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్‌లుగా ఎన్నిక కావడం ఒక గొప్ప అవకాశమని, రాబోయే ఐదేళ్ల కాలంలో గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పారదర్శకమైన పాలనతో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ శిక్షణలో అంతర్గం, ధర్మారం, ఎలిగేడ్, జూలపల్లి, మంథని, ముత్తారం (మంథని), రామగిరి మండలాల నుంచి ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. వీరికి పంచాయతీ రాజ్ చట్టాలు, పరిపాలనా అంశాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డి.ఎల్.పి.ఓ దేవకి దేవి, మంథని డి.ఎల్.పి.ఓ కోమురయ్య, మాస్టర్ ట్రైనర్లు (TOTs), ఎంపీడీఓలు, ఎంపీఓలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ పం చాయతీ పరిధిలోని 8,9 వార్డులలో 2023 -2024 సంవత్సరంలో మంజూరైన మండల 15వ సంఘం ఆర్థిక నిధులతో నూతన డ్రైనేజ్ పనులకు జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్, వార్డు సభ్యులు బొల్లంపల్లి సంతోష్ కుమార్, సాగర్ల రమ మహేష్, ఇరుగురాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు-2027కు కట్టుదిట్టమైన భద్రతా ప్రణాళిక

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

రాబోయే గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పుష్కరాలు జరిగే ప్రాంతాల పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సంబంధిత సి.ఐలు, డి.ఎస్.పిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీస్ శాఖ తరఫున చేపట్టాల్సిన సమగ్ర భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, పార్కింగ్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల విస్తృత ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు, విఐపీ ఘాట్‌లు, పుష్కర ఘాట్‌లు,తాత్కాలిక స్నాన ఘాట్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే పుష్కరాల సందర్భంగా జిల్లాకు ప్రతిరోజు సుమారు 15 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారి భద్రతను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. గత పుష్కరాల అనుభవాలను విశ్లేషించి, ఈసారి మరింత కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన స్నాన ఘాట్‌లు, మంగళ ఘాట్, విఐపీ ఘాట్‌లు, పుష్కర హారతి ప్రదేశాలు, ఇరుకు రహదారులను హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించి అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని తెలిపారు.ప్రతి ఘాట్‌కు ప్రత్యేక అత్యవసర మార్గం కేటాయించి అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేసి, వాహనాల రాకపోకలకు వన్‌వే, ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలని, పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డి.ఎస్.పిలు రఘు చందర్, రాములు, సి.ఐలు అనిల్ కుమార్, సుధాకర్, రామ్ నరసింహా రెడ్డి, సంబంధిత ఎస్.ఐలు పాల్గొన్నారు.



# సమాజ మనుగడకు జర్నలిస్టులే మూల స్తంభాలు

**- మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని**

**సూర్య, హుజురాబాద్**

ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలకమని, అంతేకాకుండా సమాజ మనుగడకు జర్నలిస్టులే మూల స్తంభాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కాయిత రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుహాసినిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతిరోజు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని జర్నలిస్టులు వెలికి తీస్తారని అన్నారు. ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక వృత్తి జర్నలిజమే అని అన్నారు. సమస్యలను వెలికి తెచ్చి ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులు ఉన్నారని అన్నారు. జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ రాజపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన కటుకూరి మల్లారెడ్డి, గత నాలుగు సార్లు కౌన్సిలర్ గా గెలుపొందిన కేసిరెడ్డి లావణ్య - నరసింహా రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి కౌన్సిలర్‌గా గెలుపొందిన గోస్కుల రాజ్ కుమార్, చెల్పూర్ వార్డు సభ్యునిగా ఎన్నికైన వేల్పుల సునీల్ కుమార్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, సీనియర్ జర్నలిస్టులు తిరునగరి ఆంజనేయస్వామి, పరాంకుశం కిరణ్ కుమార్, నంబి భరణి కుమార్, చిలుకమారి సత్యరాజ్, కేదాసి శ్రీధర్, పిల్లల సతీష్, మాచర్ల రాజు, సమ్మెట సతీష్, పబ్బ తిరుపతి, టేకుల సాగర్, గోపగాని మహేష్, కేషబోయిన స్వామి, ఎడ్ల కుమార్, ఫహిం, నిమ్మటూరి సాయి కృష్ణ, ముస్కె శ్రీనివాస్, పోతరాజు సంపత్, నాగవెల్లి రాజు, భారత రజినీకాంత్ పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లో లబ్ధిదారులు తమ్మనవేణి మల్లమ్మ, పుట్ట స్వరూప, పుల్లీ బేగం నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఆత్మగౌరవాన్ని పెంచుతోందని, అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడత ఇళ్ల నిర్మాణాలు పూర్తికావస్తుండటంతో గృహప్రవేశాలు వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత నవాబ్ ఇబ్రహీం షేక్, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్రా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగినేని కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్లు నూనె సురేష్, దాడి మొండయ్య, టి.స్వరూప, ఆవుల నర్సయ్య, నిసర్, తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మునిసిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన సమిండ్ల వాణీ శ్రీనివాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాదులోని సీఎం క్యాంప్ ఆఫీసులో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నిఅందజేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల అలాగే తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు.పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారని, ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్, తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

## కిష్టం పల్లిలో కుక్కల దాడిలో ఆరు మేకలు మృతి...

**- రెండు మేకలకు తీవ్ర గాయాలు..**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి అనుబంధంగా ఉన్న కిష్టంపల్లిలో నీరుకుల్ల ఎల్లయ్య అనే గొర్రెల కాపరికి చెందిన మంగళవారం కుక్కలు దాడి చేయడంతో ఆరు మేకలు మృతి చెందాయి. మరో రెండు మేకలకు తీవ్ర గాయాలు అయినట్లు బాధితుడు ఎల్లయ్య తెలిపారు. గతంలో కూడా గ్రామంలో కుక్కల దాడికి గొర్రెలు మేకలు మృతి చెందాయని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు. మరి ఇప్పటికైనా గ్రామంలో కుక్కలను నివారించి ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని బాధితుడు కోరారు.

## సీఎం కప్ రాష్ట్ర యోగాసన పోటీల్లో కరీంనగర్ జిల్లా ఘన విజయం

**సూర్య కరీంనగర్**




సీఎం కప్ రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీల్లో కరీంనగర్ జిల్లా యోగ క్రీడాకారులు విజయం సాధించారు.హైదరాబాద్ లోని సరూర్నగర్ స్టేడియం లో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ - యోగాసన రాష్ట్ర స్థాయి పోటీల్లో కరీంనగర్ జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చి 5 పతకాలు సాధించారు. బాలుర 19 సంవత్సరముల విభాగంలో పి.దీపక్ బంగారు పతకం జె.అశ్విత్ రజిత పథకం,టి.హర్షిత్ బాలాజీ రజిత పథకం సాధించగా అండర్ 25 పురుషుల విభాగంలో రాహుల్ బంగారు పథకం, ఎం.చరణ్ తేజ రజిత పథకం, జి.అభిషేక్ గౌడ్ కాంస్య పథకం సాధించగా బాలికల భాగంలో సహస్ర లక్ష్మి అత్యంత ప్రతిభ కనబరిచి తృటిలో పథకాన్ని కోల్పోవడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎస్ఓ వి.శ్రీనివాస్ తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, యోగ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు జె. మనోహర్ కుమార్, జిల్లా యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ సిద్ధారెడ్డి, గుంటి రామకృష్ణ, కోశాధికారి స్వరూప చారి, జనగామ సత్యనారాయణ శిక్షకులు వి.కిష్టయ్య, రాజు, పి.మల్లేశ్వరి, ఆనంద కిషోర్, వీణ తదితరులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో పతకాలు

**సూర్య కరీంనగర్**



2వ ఎడిషన్ సీఎం కప్పు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలో సుకుమార్ 63kg విభాగంలో ప్రతిభ కనబరిచి రజత పతాకం, TGM RS BOYS, JC మానకొండూర్ వన్ ఏండి రియాన్ 54kg విభాగంలో కాంస్య పతకం గెలుచుకోవడం జరిగింది.వీరిని గద్వాల్ డివైఎస్ఓ శ్రీనివాస,కరీంనగర్ డివైస్ఓ శ్రీనివాస్ గౌడ్, టీజీవో డిస్టిక్ ప్రెసిడెంట్ మడిపల్లి కాళీ చరణ్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి సత్యనారాయణ, కార్యదర్శులు కొత్తకొండ సంపత్ కుమార్, జాయింట్ సెక్రెటరీ బొల్లనేని అనిల్ కుమార్, TGMRS PD కుమార్, బాక్సింగ్ బాధ్యులు జి మురళి, గోల్కొండ శ్రీరామ్, పృథ్వీరాజ్ అభినందించినారు.

## త్వరితగతిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

**- కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి గంగాధర్**

**సూర్య కరీంనగర్ టౌన్**



రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులు గరిష్ట స్థాయిలో మంజూరు చేసినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి గంగాధర్ తెలిపారు. కరీంనగర్ పరిధిలో డిసెంబర్ నెల నుండి ఇప్పటివరకు మొత్తం 237 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. పంటల కోత కాలం ముగియడంతో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన అత్యధిక సంఖ్యలో సర్వీసులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.కొత్త వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో వేగం కొనసాగుతుందని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇతర అవసరమైన మెటీరియల్ సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.వ్యవసాయ రంగానికి విద్యుత్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అధికారుల సమన్వయం మరియు సత్వర చర్యల ఫలితంగా సర్వీసుల మంజూరు ప్రక్రియ వేగవంతమైందని ఎస్ఈ తెలిపారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్‌లో ప్రతిభ చాటిన జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్ఎండీ కాలనీ విద్యార్థినులు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలలో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. గచ్చిబౌలి స్టేడియం, నల్గొండ, మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన కోకో, కబడ్డీ, బేస్‌బాల్, ఆత్యాపాట్యా పోటీలలో ఈ పాఠశాల నుండి మొదటిసారిగా అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొనడం గర్వకారణమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను, పీఈటీ బన్సీలాల్ గారిని, ప్రధానోపాధ్యాయులను, హాస్టల్ వెల్ఫేర్ అధికారులను, గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు.

## జనజీవన స్రవంతిలోకి...

# దేవ్ జీ... సంగ్రామ్

## - తెలంగాణ డీజీపీ సమక్షంలో నలుగురు సీనియర్ నాయకుల లొంగుబాటు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ బ్యూరో**

తిపిరి తిరుపతి @ దేవుజి @ రమేష్ @ సంజీవ్ @ చేతన్ @ కుమ్మ దాదా, S/o వెంకట నర్సయ్య, 62 సంవత్సరాలు, n/o కోరుట్ల, జగిత్యాల జిల్లా, ఇతను సిపిఐ (మావోయిస్టు) పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM) మరియు కేంద్ర కమిటీ సభ్యుడు (CCM) మరియు ఇతను సిపిఐ (మావోయిస్టు) సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వహించారు.

### - వివాహం... కుటుంబ నేపథ్యం....

- తిపిరి తిరుపతి ఏ దేవుజి ఏ రమేష్ ఏ సంజీవ్ ఏ చేతన్ ఏ కుమ్మ దాదా, 62 సంవత్సరాలు, కోరుట్ల, జగిత్యాల జిల్లాకి చెందినవారు. ఇతని తండ్రి వెంకట నర్సయ్య వ్యవసాయం చేసేవారు. ఇతనికి ఒక అక్క లీల మరియు ఇద్దరు తమ్ముళ్లు (గంగాధర్, వెంకట్) ఉన్నారు.
- దేవుజి, పొలిట్ బ్యూ పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM), జనవరి 1991లో మహారాష్ట్ర రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లా, లాహేరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపనార్ గ్రామానికి చెందిన అరికె జైనీ @ సృజనను వివాహం చేసుకున్నారు. వివాహ సమయంలో ఆమె పెరిమిలి దళంలో పార్టీ సభ్యురాలిగా పనిచేస్తుండేవారు. అనంతరం ఆమె ప్రాంతీయ కమిటీ సభ్యురాలు (RCM) హటరీదా వరకు ఎదిగారు. 2020లో మహారాష్ట్ర రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లా, కాసన్సూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఆమె మృతి చెందారు.

### - సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమ ప్రవేశం

- ఇతను ప్రాథమిక విద్యను కోరుట్లలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి వరకు అభ్యసించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో తన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు.
- ఇతను ఇంటర్మీడియట్ విద్య కోసం కోరుట్ల ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరారు. అక్కడ చదువుతున్న సమయంలో విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడై ఆర్ఎస్ఎర్యీ (RSU)లో చేరారు.
- సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్లో చేరకముందు, ఇతను ఆర్ఎస్యూ కోరుట్ల టౌన్ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా ఆర్ఎస్ఈయూ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.
- ఇతను విప్లవ రాజకీయాల పట్ల ప్రభావితుడై, విప్లవ సిద్ధాంతాలపై మరియు విప్లవ రాజకీయాలపై విస్తృతంగా అధ్యయనం చేసేవారు.
- ఇతను 1978లో CPI (ML) Peopleμs War నిర్వహించిన జగిత్యాల జైతయాత్రలో పాల్గొని, తరువాత అదే సంస్థ చేపట్టిన ఇతర విప్లవ ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యారు.

### - సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమం లో ప్రాథమిక బాధ్యతలు

- ఇతను జనవరి 1982లో CPI (ML) Peopleμs Warలో చేరారు. అనంతరం ఏప్రిల్ 1984లో ముప్పాళ్ల లక్ష్మణ రావు @ గణపతి సూచనల మేరకు మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్తో కలిసి సాయుధ దళంలో పని చేయడానికి దండకారణ్యానికి పంపబడ్డారు.

### - పార్టీ ప్రస్థానంలో ఎదుగుదల



తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మా దాదా, CCM & PBM



మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, CCM

- 1984 నుండి అక్టోబర్ 1987 వరకు ఇతను సిరోంచా ప్రాంత సాయుధ దళం (దళం) కమాండర్గా బాధ్యతలు నిర్వహించారు.
- అనంతరం ఇతనిని పెరిమిలి దళానికి బదిలీ చేశారు. అక్కడ నవంబర్ 1987 నుండి అక్టోబర్ 1989 వరకు కమాండర్గా పనిచేశారు.
- ఏప్రిల్ 1989లో ఇతనికి డివిజనల్ కమిటీ సభ్యుడు (DVCM)గా పదోన్నతిని ఇవ్వగా, గడ్చిరోలి డివిజనల్ కమిటీలో పనిచేశారు.
- 1993లో ఇతనిని ఉత్తర గడ్చిరోలి సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శిగా నియమించగా, అందులో 1995 వరకు పని చేశారు.
- సెప్టెంబర్ 1995లో ఇతనికి స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు (SZCM) గా పదోన్నతి ని ఇచ్చి బండారా డివిజనల్ కమిటీకి కార్యదర్శి మరియు ఇన్చార్జిగా నియమించారు.
- జనవరి 2001లో జరిగిన 9వ మహాసభ (కాంగ్రెస్ )కు ఇతను హాజరై, అక్కడ సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ)గా పదోన్నతి పొందారు మరియు సెంట్రల్ మిలిటరీ కమిషన్ (జవీజ) సభ్యుడిగా నియమితులయ్యారు.
- 2007లో జరిగిన యూనిటీ కాంగ్రెస్లో పాల్గొని, సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ) గా తిరిగి ఎన్నికై, సెంట్రల్ మిలిటరీ కమిషన్ (జవీజ) సభ్యుడిగా నియమితులయ్యారు.
- 2017లో ఇతను సెంట్రల్ మిలిటరీ కమిషన్ (CMC) ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించి, అనంతరం పొలిట్బ్యూరో సభ్యుడు (PBM)గా ఎన్నికయ్యారు. ఆ భాధ్యతలను ఇప్పటికీ నిర్వహిస్తున్నారు.
- మల్లోజుల వేణుగోపాల్ @ సోను (PBM), లొంగిపోయిన అనంతరం ఇతను 'అభయ్' పేరుతో CPI (Maoist) పార్టీ యొక్క అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు..

2. మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, 76 సంవత్సరాలు, n/o శాస్త్రులపల్లె గ్రామం, మంథని మండలం, పెద్దపల్లి జిల్లా. ఈయన సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ)గా పనిచేశారు.

### - ప్రారంభ జీవితం, కుటుంబ నేపథ్యం

- మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, 76 సంవత్సరాలు, n/o పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రులపల్లె గ్రామానికి చెందినవారు. ఇతని తండ్రి వెంకట్ రెడ్డి రైతు కాగా, తల్లి రాజమ్మ గృహిణి. ఇతనికి ఒక తమ్ముడు ఉన్నాడు.

### - వివాహ జీవితం

- రాజి రెడ్డి 1975లో రత్తమ్మ @ నిర్మలను వివాహం చేసుకున్నారు. ఆమె ఒక కుమార్తె (స్నేహలత)కు జన్మనిచ్చిన అనంతరం, 1982లో CPI (ML) Peopleμs Warలో చేరారు. 1998లో ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణ పూర్ జిల్లా, చందనార్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఆమె మృతి చెందారు.
- అనంతరం జనవరి 2001లో, నేషనల్ పార్క్ దళంలో పార్టీ సభ్యురాలిగా ఉన్న సమయంలో, ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా, బెద్రే పోలీస్ స్టేషన్ పరిధిలోని మజ్జిమాంద్రి గ్రామానికి చెందిన మజ్జి బిచ్చి @ సుగుణ @ సంగీతను ఇతను వివాహం చేసుకున్నారు.

### - సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమ ప్రవేశం

- 1971లో రాజి రెడ్డి ఇంటర్మీడియట్ పూర్తి చేసి, 1974లో ఆర్ఎస్యూ (RSU)లో చేరారు. అనంతరం మంథని పట్టణంలో జరిగిన జేఎన్ఎం (జీచీవీ) ర్యాలీలో దివంగత మల్లోజుల కోటేశ్వర్ రావు ఏ కిషన్జతో కలిసి పాల్గొని, మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారు.
- 1976లో కోరుట్ల మరియు జగిత్యాల ప్రాంతాలలోని కేసులలో ఇతనిని అరెస్టు చేయగా, సెప్టెంబర్ 1977లో విడుదలయ్యారు.
- 1978 నుండి 1980 వరకు ఇతను గోదావరిఖని ప్రాంతంలోని బొగ్గు గనుల ప్రాంతంలో ఆర్గనైజర్గా పనిచేశారు.



### - పార్టీ ప్రస్థానంలో ఎదుగుదల

- 1988 ఆగస్టులో ఇతను ఆదిలాబాద్ సబ్బేలు నుండి పారిపోయి తిరిగి 1989లో అజ్ఞాత జీవితం (UG) ప్రారంభించి, అప్పట్లో గంధం రామ స్వామి @ సాగర్ నాయకత్వంలోని మంగి సాయుధ దళం (Dalam)లో చేరాడు.
- 1980లో మంథని ప్రాంతంలో జరిగిన సమావేశంలో రాజి రెడ్డికి ప్రత్యామ్నాయ జిల్లా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించారు. అదే సంవత్సరంలో ఇతను ఛత్తీస్గఢ్లోని భూపాలపట్నం ఏరియా కమిటీలో చెరీ, అందులో పనిచేశారు.
- 1981లో ఇతనికి డివిజనల్ కమిటీ సభ్యుడు (ఱఎజవీ)గా పదోన్నతి ఇచ్చి గడ్చిరోలి ప్రాంతానికి బదిలీ చేశారు.
- 1985లో గడ్చిరోలి ప్రాంత డివిజనల్ కమిటీ కార్యదర్శి (ఱఎజూ)గా పదోన్నతి పొందారు.
- 1987లో ఇతనికి రాష్ట్ర కమిటీ సభ్యుడు (ూజవీ)గా పదోన్నతి ఇచ్చి, ఫారెస్ట్ కమిటీ కార్యదర్శిగా మరియు దండకారణ్య కమిటీకి తొలి కార్యదర్శిగా నియమించారు.
- ఇతను 1987 నుండి 1990 వరకు దండకారణ్య ప్రాంతంలో పనిచేశారు.
- 1990లో ఇతనికి సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ) గా పదోన్నతి ఇచ్చి, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి మార్గనిర్దేశం చేసే బాధ్యతలు అప్పగించారు.
- 1995లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఇతనికి మహారాష్ట్ర, రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహించే బాధ్యతలు అప్పగించబడ్డాయి.
- 2001లో జరిగిన 9వ మహాసభలో రీజినల్ బ్యూరోలు ఏర్పాటు చేయబడగా, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాలను కలుపుకున్న సౌత్ వెస్ట్ రీజినల్ బ్యూరోకు ఇతనిని ఇన్చార్జ్ గా నియమించారు.

2004 CPI (ML) Peopleμs War 2 Maoist Communist Centre of India (MCCI) 2 CPI (Maoist) గా ఏర్పడింది.

- 2007లో నిర్వహించిన యూనిటీ కాంగ్రెస్లో ఇతనిని పొలిట్బ్యూరో సభ్యుడిగా నియమించారు.

- డిసెంబర్ 2007లో కేరళ రాష్ట్రంలో సంస్థాగత కార్యక్రమాలకు హాజరైన సమయంలో ఇతను అరెస్ట్ కావడం 200?.
- అక్టోబర్ 2009లో జైలు నుండి విడుదలై, ఇతను మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లారు.
- 2010 నుండి 2016 వరకు ఇతను ఛత్తీస్గఢ్-ఒడిశా సరిహద్దు (COB) స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు.
- 2017లో మోడెం బాలకృష్ణ @ మనోజ్, జజవీ, ఒడిశా రాష్ట్ర కమిటీ (ూజ) కార్యదర్శిగా నియమితులుకాగా. అనంతరం ఒడిశా రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహించే బాధ్యత రాజి రెడ్డికి అప్పగించబడింది.
- 2022లో ఇతనిని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (DKSZC)కు బదిలీ చేసి, DKSZC కి ఇన్చార్జ్ గా నియమించారు. అప్పటి నుండి ఇప్పటివరకు DKSZC ఇన్చార్జ్ కొనసాగుతున్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చూడాలి

## - ఎక్కడా ఎలాంటి తప్పిదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

మార్చి 14 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చీఫ్ సూపరిండెంట్లను ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఫ్లయింగ్ స్క్వాడ్స్, వాహనాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 73 రెగ్యులర్, 1 ప్రైవేటు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయని పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఫ్యాన్లు తాగునీటి వసతి కల్పించడంతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చాలా పకడ్బందీగా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రత్యేక కృషి చేయాలన్నారు. నిబంధనలు ఎక్కడా అతిక్రమించవద్దని నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగేలా అందరు సహకరించాలని పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 650 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్నారని తెలిపారు. పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థులు సమయానికంటే ముందుగానే పరీక్ష కేంద్రాలకు వచ్చేలా వాహన సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పదో తరగతి పరీక్షలు విజయవంతంగా ముగిసేలా సమిష్టిగా అందరం కలిసి కృషి చేద్దామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణపై నియమాలు నిబంధనలు పాటించాల్సిన జాగ్రత్తలు ఇతర అంశాలపై పూర్తిస్థాయిలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి మాధవి ఏసీజీఈ సంధ్యారాణి, డిసిఈబి కార్యదర్శి భగవంతయ్య, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, శ్రీనివాసు కృపారాణి, ఆంజనేయులు అధికారులు పాల్గొన్నారు.




# పోలీసులపై అనుచిత ప్రవర్తన కేసు...

## - సిఐడి గుప్పిట్లోకి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారం

**సూర్య, వీణవంక**

మినీ మేడారంగా పేరుగాంచిన వీణవంక సమ్మక్క -సారలమ్మ జాతరలో పోలీసులపై అనుచిత ప్రవర్తనకు సంబంధించి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల విచారణను రాష్ట్ర ప్రభుత్వం సిఐడికి అప్పగించింది. ఈ నేపథ్యంలో సిఐడి అధికారులు మంగళవారం వీణవంకలో పర్యటించి కీలక వివరాలను సేకరించారు.

**- ఘటన నేపథ్యం...**

సమ్మక్క-సారలమ్మ జాతర సమయంలో అమ్మవార్లను గద్దెకు తీసుకువచ్చే క్రమంలో ప్రోటోకాల్ విషయంలో వివాదం నెలకొంది. ఆ సమయంలో గద్దెపై ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులతో దురుసుగా ప్రవర్తించారని, వారిని నెట్టివేయడమే కాకుండా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వచ్చాయి.



**- క్షేత్రస్థాయిలో విచారణ...**

సిఐడి డీఎస్పీ రంగస్వామి, సిఐ రఘునందన్, ఎస్ఐ ఉమ నేతృత్వంలోని బృందం వీణవంకకు చేరుకుంది. హుజూరాబాద్ ఏసిపి మాధవి, వీణవంక సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతిల నుంచి ఆ రోజు జరిగిన సంఘటనల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**- పోలీసుల వెర్షన్...**

ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే నివాసం వద్ద 20 నిమిషాలు వేచి చూసిన తర్వాతే గద్దెల వద్దకు తీసుకువచ్చామని, అయినప్పటికీ ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధులకు ఆటంకం కలిగించారని సిఐడి అధికారులకు వివరించారు.

**- వీడియో సాక్ష్యాలు...**

ఘటన జరిగిన సమయంలో నమోదైన వీడియో దృశ్యాలను, సాక్ష్యాధారాలను సిఐడి బృందం పరిశీలించింది. ఈ కేసు విచారణను సిఐడి వేగవంతం చేయడంతో నియోజకవర్గ రాజకీయాల్లో ఇది చర్చనీయాంశంగా మారింది.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది

- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- టిడబ్ల్యూజేఎఫ్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య, కొత్తపల్లి కరీంనగర్ రూరల్**



సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 2026 డైరీని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు భాధ్యతగా ఉండాలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్‌లకు టిడబ్ల్యూజేఎఫ్ డైరీని ఫెడరేషన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టిడబ్ల్యూజేఎఫ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎస్‌డీజీ వార్షిక ప్రదర్శన విజయవంతం

**సూర్య, కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్లో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్‌డీజీ (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) అభ్యాస కార్యక్రమం వార్షిక ప్రదర్శన మరియు సమీక్ష విజయవంతంగా నిర్వహించబడింది. జూన్ 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు 6 నుండి 9వ తరగతి విద్యార్థులు యునైటెడ్ నేషన్స్ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై చురుకుగా పాల్గొన్నారు. చివరి ప్రదర్శనలో విద్యార్థులు పోస్టర్లు, ప్రజెంటేషన్లు, పరిశోధన ప్రాజెక్టులు, సమాజ సేవ కార్యక్రమాల ద్వారా తమ అభ్యాసాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమం వారి ఆలోచనాశక్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించింది. పాఠశాల చైర్మన్ కొమరయ్య సొగాని, డైరెక్టర్ అనుదీప్ సొగాని, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమం బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దే దిశగా పాఠశాల కట్టుబాటును ప్రతిబింబించింది.

# రాజన్న ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## - నాలుగు దశల్లో రూ. 695 కోట్ల మాస్టర్ ప్లాన్ - తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలి

## - దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ - నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి రూ. 25 లక్షల విరాళం

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి సమీక్ష నిర్వహించారు. మొత్తం నాలుగు దశల్లో రూ. 695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించిన రూ. 111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాకముందే రూఫ్ లెవెల్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు మంత్రి ఆదేశించారు. వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతం చేసి, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. శృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఒకేసారి 500 మంది కూర్చునేలా నిత్య కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు. మహా మండపం నిర్మాణంలో రాష్ట్ర పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు. నిత్య అన్నదాన సత్రం నిర్మాణాన్ని అన్ని వసతులతో చేపట్టాలని ఆదేశించారు. దాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా తొలుత తన వంతుగా మంత్రి కొండా సురేఖ 25 లక్షల రూపాయల విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.



**- భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

చెరువు కట్టపై జరుగుతున్న ట్యాంక్ బండ్ పనుల పురోగతిపై మంత్రి కొండా సురేఖ వివరాలు తెలుసుకున్నారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకోసం ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల కోసం తగిన టాయిలెట్లు నిర్మించాలని సూచించారు. రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్‌ను నియమించడంతో పాటు, భక్తుల కోసం పూర్తి స్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దేవాలయంలో వాడిన పూలతో అగరబత్తీలు తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆలయ నిర్మాణం శాస్త్రోక్తంగా జరుగుతుందని పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు ఉండేలా నిర్మాణాలు జరగాలని సూచించారు. వేములవాడ నిర్మాణం అవుతున్న అధునాతన అన్నసత్రం జీ+2లో మౌలిక సదుపాయాలు, లిఫ్టులు ఉండేలా చూడాలన్నారు. ఆలయ పనులు వేగంగా జరపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి, రాజన్న దేవస్థాన ఈవో రమాదేవి తదితర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# భయాన్ని జయించి... భవిష్యత్తును నిర్మిద్దాం

**(సూర్య విద్యార్థుల స్పెషల్)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఒక ప్రత్యేక వాతావరణం నెలకొంది.పుస్తకాల శబ్దం,పేజీల పరవళ్ళు,నిశ్శబ్దమైన రాత్రులు,ఉదయపు వేళల్లో మెలకువలు ఈ దృశ్యాలు ఒక తరానికి భవిష్యత్తు నిర్మాణ దశ సూచికలు.అయితే ఈ సన్నాహకాల మధ్య ఒక నీడలా వెంటాడుతున్న భావన భయం.భవిష్యత్తుపై భయం,మార్కులపై భయం,సమాజపు అంచనాలపై భయం.కానీ మనం మనసులో నిలబెట్టుకోవాల్సిన గొప్ప సత్యం ఏమిటంటే భయం ఒక అడ్డంకి కాదు.అది మన ధైర్యానికి ముందుమాట.

**- పరీక్షలు భయం కాదు ఒక అవకాశం**

పరీక్ష అనగానే భయం కాదు,అవకాశం గుర్తుకు రావాలి.నీలోని ప్రతిభను ప్రపంచానికి చూపించే వేదికే పరీక్ష. నువ్వు చదివిన ప్రతి పాఠం,రాసిన ప్రతి మాక్ టెస్ట్,చేసిన ప్రతి సాధన నీకు బలం.భయాన్ని పక్కన పెట్టి,నమ్మకంతో ముందుకు సాగితే విజయం తథ్యం.-

**- పరీక్షలు జీవిత తీర్పు కాదు ఒక మెట్టు మాత్రమే**

పరీక్షల ఫలితాలు జీవితాన్ని పూర్తిగా నిర్వచించవు.అవి కేవలం ఒక దశ.విజయం అనేది ఒక్కరోజులో లభించదు.అది నిరంతర కృషి ఫలితం.మార్కులు తాత్కాలికం.వ్యక్తిత్వం శాశ్వతం.పరీక్షల ద్వారా విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాదు సమయపాలన,క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మవిశ్వాసం నేర్చుకుంటారు.ఇవే భవిష్యత్తును నిర్మించే నిజమైన ఇటుకలు.

**- ఒత్తిడిని అవకాశంగా మార్చుకుందాం**

ఒత్తిడి ఒక అగ్ని లాంటిది. అది మనల్ని కాల్చవచ్చు లేదా మనల్ని కఠినంగా మార్చవచ్చు.ఎంచుకోవాల్సింది మనమే.ప్రతి రోజు ఒక చిన్న లక్ష్యం పెట్టుకోండి.ఆ చిన్న విజయాలను సెలబ్రేట్ చేసుకోండి.ఇతరులతో పోల్చుకోవడం మానేయండి.పోలికలు మనసును బలహీనపరుస్తాయి.పట్టుదల మనసును బలపరుస్తుంది.

**- కుటుంబం ఒత్తిడి కాదు-ఒక బలం**

పరీక్షల సమయంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమైనది.పిల్లలపై అంచనాలు ఉండటం సహజం.కానీ ఆ అంచనాలు ప్రేమతో కలిసినపుడే ప్రేరణగా మారతాయి.పోలికలు చేయడం కాదు...ప్రోత్సహించడం ముఖ్యం.పిల్లలు మార్కులు తెచ్చేందుకు కాదు మంచి మనుషులుగా ఎదగడానికి చదువుతున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**- ప్రశాంతత విజయానికి నిగూడరహస్యం**

పరీక్షా హాల్లో కూర్చునే క్షణంలో గుండె వేగంగా కొట్టుకోవచ్చు.అది భయం కాదు,బాధ్యత.లోతుగా శ్వాస తీసుకుని ప్రశ్నపత్రాన్ని చదవండి.తెలిసిన ప్రశ్నలతో ప్రారంభించండి.సమయాన్ని సరిగ్గా పంచుకోండి.ప్రతి సమాధానం రాసేటప్పుడు,మీ కష్టాన్ని గుర్తు చేసుకోండి.మీ చెమట చుక్కలు మీకు ధైర్యం ఇస్తాయి.

**- భవిష్యత్తు నిర్మాణం పరీక్షలతో మొదలు**

భవిష్యత్తు అనేది రేపటి మాట కాదు.ఈరోజు మీరు తీసుకునే నిర్ణయాల్లోనే అది దాగి ఉంది.మీ చదువు మీకు ఉద్యోగం మాత్రమే ఇవ్వదు.ఆలోచించే శక్తి, నిర్ణయం తీసుకునే ధైర్యం,సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం ఇస్తుంది.ఈ పరీక్షలు ముగిసిన తర్వాత కూడా జీవితం ముందుకు సాగుతుంది.అందుకే భయంతో కాదు,ఆశతో ముందుకు సాగాలి.విద్యార్థులారా..మీరు ఒక తరానికి ఆశలు.మీ కళ్లలో మెరుస్తున్న కలలు ఈ సమాజానికి వెలుగు.ఈ పరీక్షలు మీ జీవితానికి తలుపు తట్టే ఒక అవకాశం మాత్రమే.ఆ తలుపు భయంతో కాదు... ధైర్యంతో తెరవండి.భయాన్ని జయించినవారే భవిష్యత్తును నిర్మిస్తారు.ఆత్మవిశ్వాసమే మీకు దిక్సూచి.పట్టుదలే మీకు పునాది.ఈ రోజులు కేవలం పరీక్షల రోజులు కావు.ఇవి మీ స్వప్నాల నిర్మాణ దశలు.ధైర్యంగా ముందుకు సాగండి.మీ విజయం ఇతరులకు పోటీ కాదు,సమాజానికి స్ఫూర్తి నిలవాలి.సంకల్పం నీ చేతిలో ఉంది. సమయం నీ ముందుంది. లక్ష్యాన్ని నిర్ణయించు. సమయాన్ని కాపాడు.సాధనను నమ్ము.విజయం మీ సొంతం.

ఆల్ ద బెస్ట్ టు ఇంటర్ స్టూడెంట్స్.



**ముల్కల కుమార్**
**స్కూల్ అసిస్టెంట్ సోషల్**
**యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు**
**టీజీఇ జెఎసి కో చైర్మన్**
**89194 22721**

# నేరాల నియంత్రణలో రాజీ లేదు

## -ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**

నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ఏ మాత్రం కూడా రాజీ పడకూడదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జనవరి నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని సీపీ నిర్వహించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన పోలీస్ అధికారులతో జరిగిన ఈ సమావేశంలో పెండింగ్ కేసుల స్థితిగతులు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, నిందితుల అరెస్టులు, చార్జ్ షీట్ల దాఖలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి, కన్విక్షన్ రేటును పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న



యుఐ, పిటి కేసులను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. మహిళలపై నేరాల కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలతో కోర్టులో వాదనలు వినిపించి, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణతో సమగ్ర విచారణ జరపాలని, బాధితులకు పరిహారం త్వరగా అందేలా చూడాలని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, రౌడీషీటర్ల చట్టవ్యతిరేక కార్యకలాపాలను అణచివేయాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని ఆదేశించారు. "అరైవ్-అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి విశ్లేషణ చేయాలని చెప్పారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి జవాబు పత్రాల భద్రత వరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం అనే విషయాన్ని పోలీసులు మరవకూడదని గుర్తు చేశారు. ఇంకా ఈ సమావేశంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, వివిధ జోన్‌ల ఏసీపీలు, సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, సైబర్ క్రైమ్ అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి గ్రామంలో దుండగుల చోరీ

**సూర్య గంగాధర**

గంగాధర మండలంలో లక్ష్మి దేవిపల్లి గ్రామంలో దుండగులు చోరీకి పాల్పడ్డట్లు గంగాధర ఎస్సై భి వంశీ కృష్ణ తెలిపారు. వివరాలలోకి వెళితే మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోనీ సుదిరెడ్డి ధర్మరెడ్డి ఇంటిలో ఈనెల 22న ఇంట్లో ఎవరు లేని సమయం లో దుండగులు దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి దేవుని రూమ్ లోని 4గ్రాముల బంగారు సత్యనారాయ విగ్రహాశీ 3 తులలా బరువు గల 2 వెండి గ్లాసులు దొంగలు ఎతుకెళ్ళి నట్లు సద్గుణ పిర్యాదు చేయగా అట్టి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలంలో క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై తెలిపారు.



# ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



25వ తేది బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవా లని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపా లని సూచించారు.విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మన జిల్లాకు , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# అవిశ్రాంత ఉద్యోగి బొమ్మిడి భద్రయ్య మృతి...

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీకి చెందిన బొమ్మిడి భద్రయ్య(89) అవిశ్రాంత ఉద్యోగి,ఉద్యోగుల సంఘం మాజీ నాయకులు మంగళవారం ఉదయం ఆయన ఎల్ఎండి (అలుగునూర్)లోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఎల్ఎండి కాలనీ లోని ఇరిగేషన్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా గతంలో వివిధ హోదాల్లో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, డిఏం,ట్రేసర్స్ అసోసియేషన్ ఉద్యోగ సంఘాలకు అధ్యక్ష,కార్యదర్శిగా వివిధ హోదాలో ఉద్యోగ పదవి బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా రిటైర్డ్ ఎంప్లాయిస్ కు అధ్యక్షులుగా నాయకత్వం వహించడం జరిగింది. మధ్యాహ్నం ఆయన భౌతిక గాయానికి అంత్యక్రి యలు నిర్వహించడం జరి గింది. బొమ్మిడి భద్రయ్య మృతి పట్ల ప్రజాప్ర తినిధులు నాయకులు, అవిశ్రాంత,ఉద్యోగ సంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన భౌతిక గాయానికి ఘన నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# కుంభాభిషేక రజతోత్సవ ముగింపు వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీ ధర్మశాస్త్ర మందిర ద్వితీయ కుంభాభిషేక రజతోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.సిరిసిల్ల పట్టణంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమైన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో దేవస్థానం ప్రతితోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈనెల 22న ప్రారంభమైన ఈ వేడుకలు మంగళవారం సహస్ర కలశాభిషేకంతో కార్యక్రమం ముగిసింది.ఇట్టి వేడుకలు గుడిపాటి చంద్రశేఖర శర్మ,ఉన్ని కృష్ణన్ నంబుది చేతిలో మీదుగా జరిగాయి.వేలాది మంది భక్తులు ఇట్టి వేడుకలకు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. గత మూడు రోజులుగా ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతుండగా చివరి రోజు అయిన మంగళవారం రోజున వెయ్యి ఎనిమిది కలశములచే సహస్ర కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పెద్ద ఎత్తున సుహాసినిలు హాజరై ఇట్టి వేడుకలను విజయవంతం చేశారు.చివరి రోజు యజ్ఞం నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమంతో ఉత్సవాన్ని ముగించారు.ఇట్టి వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి ట్రస్ట్ చైర్మన్ సాగర్ గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ప్రతినిధులకు సన్మానం

**సూర్య రాయికల్**



రాయికల్ మండలం లోని ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్,రాయికల్ పురపాలక వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ ఎన్నిక కాగా మంగళవారం రాయికల్ 2005 ఇంటర్ బ్యాచ్ మిత్రులు పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో జక్క సురేష్,బొమ్మ దశ గౌడ్,నాసిర్ ,ఉడుత సంతోష్,శ్రీనివాస్ రావు,ఆడెపు అర్జున్,మచ్చ రాజేంద్ర ప్రసాద్, నాయకులు పంచతీ రాజు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన హోమ్ గార్డ్ కుటుంబానికి అండగా సీపీ గౌష్ ఆలం

## - రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విధి నిర్వహణలో ఉంటూ ప్రమాదానికి గురైన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మరోసారి నిరూపించారు. సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో హోమ్ గార్డుగా విధులు నిర్వహిస్తున్న శారద (48) కుటుంబానికి హోంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సైదాపూర్ పి.ఎస్.లో హోమ్ గార్డుగా పనిచేస్తున్న శారద గారు, ఇటీవల తన విధులు ముగించుకుని భర్త శ్రీనివాస్‌తో కలిసి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ రోడ్డు ప్రమాదంలో శారద గారితో పాటు ఆమె భర్తకు కూడా తీవ్ర గాయాలయ్యాయి (కాళ్లు విరిగాయి). చికిత్స అనంతరం, ప్రస్తుతం వారు ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు.?ఈ విషయం తెలుసుకున్న సీపీ గౌష్ ఆలం తక్షణమే స్పందించి, వారి వైద్య ఖర్చులు మరియు ఇతర అవసరాల నిమిత్తం హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయల చెక్కును శారద భర్త శ్రీనివాస్‌కు సీపీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని



ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జానిమియా, హెడ్ కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

### - చిన్న ముల్కనూర్‌లో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్యాన్ని అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని రామములో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్యస్పందన లభించిందని సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన ఈ శిబిరానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిహెచ్ఎంఓ రాజగోపాల్ రావు పీచుపల్లి సర్పంచ్ పిచు సత్యనారాయణ రెడ్డి,ముల్కనూర్ ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు.సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని,ప్రభుత్వ వైద్య సేవలను ప్రతి ఇంటికీ చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించి గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మంజుల, ఎం.ఎల్.హెచ్.పి మమత, ఏఎన్ఎం సిబ్బంది,ఆశా వర్కర్లు పద్మ, నిర్మల, షాహిదా,అంజలి, అంగన వాడీ టీచర్లు మంగ, మావురమ్మ, వివోఏ సఫియా,అధ్యక్షురాలు స్వర్ణలత, శ్యామల,వార్డు సభ్యులు గట్టు రేణుక, వంగల రాము, పిట్టల తిరుపతి, పంది పెల్లి కీర్తన, అబ్దుల్ రజాక్, మర్రి విజయలక్ష్మి, జెట్టి లత, ఇరుకుల్ల సృపిత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూమిపై అక్రమ దారి తొలగింపు

### - ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### - ఆలయ కమిటీ చైర్మెన్...

**సూర్య కోరుట్ల**



ఫిబ్రవరి కోరుట్ల పట్టణం లోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు చెందిన భూమిపై అక్రమంగా వేసిన దారిని అధికారులు తొలగించి భూమిని యధాస్థితికి తీసుకువచ్చారు. ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 1492లో ఆదర్శనగర్ ప్రాంతంలో ఉన్న 3 ఎకరాలు 17 గుంటల భూమిపై గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా దారి ఏర్పాటు చేసినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఆలయ కమిటీ, ఆ దారిని తొలగించి దేవాలయ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య మాట్లాడుతూ, దేవాలయ భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా దారి వేయడానికి ఉపయోగించిన జేసీబీలు, ట్రాక్టర్లను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై దేవాదాయ ధర్మాదాయ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.దేవాలయ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

**సూర్య మల్లాపూర్**

గుడుంబా నిర్మూలన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా మండలంలోని సిరిపూర్ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత గుడుంబా తయారీ చేస్తున్న స్థావరాలపై సోమవారం దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కరీంనగర్ టీమ్, ఎస్ఐ మాజీద్, సిబ్బంది సంయుక్తంగా దాడులు జరిపారు. గుడుంబా, 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా, రవాణ చేసిన చట్టపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది జాన్, వినయ్, రజిత, శ్రావణ్, ఉదయ్ పాల్గొన్నారు.



# కోరుట్లలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహణ

**సూర్య కోరుట్ల**



పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అరీవ్ ఏలైవ్ పేరుతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని కోరుట్ల బస్టాండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 100 మంది ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కోరుట్ల మాట్లాడుతూ, "అరీవ్ ఏలైవ్" కార్యక్రమం లక్ష్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం అని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. పాల్గొన్న ప్రజలు పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

# మంత్రి అడ్లూరికి ఆలయ కమిటీ చైర్మన్ వినతిపత్రం

**సూర్య వెల్గటూర్**

మండల కేంద్రంలోని శ్రీరామ భక్తఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆంజనేయ స్వామి ఆలయంలో కళ్యాణ మండపం, అన్నదాన కార్యక్రమాలకు షెడ్డు నిర్మాణం ఆలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు కు ప్రభుత్వం సహకరించాలని మంత్రి ని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,గంధ్ర శ్రీకాంత్ రావు,మెరుగు అశోక్ గౌడ్, బందెల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సుభాష్ దిష్టిబొమ్మను దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల కంచర రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద మంత్రి సుభాష్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేతపై విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. తెలంగాణను ద్రోహించిన పార్టీలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని,రాష్ట్ర గౌరవాన్ని అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.కేసీఆర్ గురించి మాట్లాడే ముందు తన రాజకీయ స్థాయి తెలుసుకోవాలని,వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి సుభాష్‌ను డిమాండ్ చేశారు.లేకపోతే తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేస్తూ,రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి ప్రయత్నానికి తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్,ఆరెల్లి వినయ్ కుమార్, రాకేష్ నాయక్,సాయికుమార్,అభిరామ్,మహేష్, ఎండి అజ్జు,నరేష్,రాము తదితరులు పాల్గొన్నారు

# జనజీవన స్రవంతిలోకి 'దేవ్ జీ' రావడం సంతోషదాయకం

### - నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు

**సూర్య మెట్‌పల్లి:-**



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ (తిప్పిరి తిరుపతి) అడవి బాటను వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోవడానికి ముందుకు రావడం సంతోషదాయకమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు పేర్కొన్నారు. మావోయిస్టు అగ్రనేత లొంగుబాటును స్వాగతిస్తూ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారి ముందు చూపును అభినందిస్తూ మంగళవారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు హర్షం వ్యక్తం చేశారు. 2019 నుంచి మావోయిస్టు పార్టీని కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుండగా ప్రస్తుతం చివరి దశకు చేరుకొని అగ్రనేతలను జనజీవన స్రవంతిలోకి కలిసేందుకు కృషి చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, కేంద్రమంత్రి అమిత్ షా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# కొట్టే సునీత అశోక్ దంపతులకు ఘనంగా సన్మానం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని రెండో వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన కొట్టె సునీత అశోక్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసిన బాల్య స్నేహితులు ఆ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మెమొంటోను బహూకరించి శాలువాతో సన్మానించి వారి రాజకీయ ప్రస్తావనను కొనియాడారు గత 25 సంవత్సరాలుగా చొప్పదండి పట్టణంలో అందిస్తున్న సామాజిక సేవలను కొనియాడుతూ వారిని ప్రశంసించారు భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి సామాజిక సేవలో ముందుండాలని వారు కాంక్షించారు ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు విద్యా భారతి ఉన్నత పాఠశాల పదవ తరగతి స్నేహితులు తెలుగు భాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులుసంభోజి శేఖర్ ఎంపీడీవో బుద్దె రమేష్ పంచాయితీ కార్యదర్శి మునిగాల సాయికృష్ణ ఎక్సైజ్ కానిస్టేబుల్ సందన వేణి కుమార్ యాదవ్ ఎల్ఐసి చైర్మన్ క్లబ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి మేడి మల్లేశం నాసర్ ఆర్టిస్ట్ మహమ్మద్ నాసర్ తాళ్లపల్లి గంగయ్య గౌడ్ గంగాధర రవీందర్ బండారి రాజేశం బండారి రవి మంద రాజేశం మావురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలి

## -డిసిపియు. కవిత దేవి



**సూర్య చొప్పదండి**

చొప్పదండి. విద్యార్థులు మంచి లక్షణాలు అలవర్చు కొని, ఎలాంటి చెడు వ్యాసనాలకు బానిస కాకుండా తమను తము కాపాడుకుంటూ విద్య లో ముందజలో ఉండాలని జిల్లా చైల్డ్ ప్రొటాక్షన్ యూనిట్ అధికారిని కవిత దేవి అన్నారు. మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు తమ భద్రత పై అవగాహన కల్పించాలనే లక్ష్యం తో సన్నిహిత అనే కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన డీసీపీయు అధికారిని కవిత దేవి విద్యార్థులను ఉద్ద?శించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యాసనాలకు అలవాటు కాకుండా విద్య పైన దృష్టి ని కేంద్రికరించి చదువుకోని రానున్న రోజుల్లో ఉన్నత విద్యలు మరెన్నో చదువు కోవాలని అన్నారు. సమాజం లో విద్యార్థుల పై జరుగుతున్న అరాచకాలను వివరించారు. విద్యార్థులు ఈ వయస్సులో తమ భద్రత ను గుర్తు చేశారు. ఏవైనా అలాంటి సంఘటన ఎదురైతే పాఠశాల ఉపాధ్యాయులకు, మీ తల్లితండ్రులకు చెప్పాలన్నారు. విద్యర్థి దశనే జీవితం లో ముఖ్యమని ఇప్పటి నుండే ఉన్నత చదువుకు దిశ నిర్దేశం ఏర్పడుతుందని అన్నారు. తినేజీ పిల్లలపై పడే ప్రభావలను గుర్తు చేశారు.విద్యార్ధి దశలో విద్యార్థులు ఎలా ఉండాలో వివరించారు..విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండలని అన్నారు. బాల్యవివాహలకు దూరంగా ఉండలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఐసిడిస్ సూపర్ వైజర్ నాశ్రత్, గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్,గ్రామ ఉపసర్పంచ్ సమత, వైద్యులు సురేందర్, సిహెచ్ఓ వెంకటస్వామి,గ్రామ ఎన్ మ్ లక్ష్మి, ఐకేపి సిఎలు కార్తీక,లావణ్య, అంగన్వాడీ టీచర్స్ రమ, లక్ష్మి నర్సమ్మ, జమున, కమల తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**సూర్య కోరుట్ల**




కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (చీూా) ప్రత్యేక శీతాకాల శిబిరం సంగెం గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. ఏడు రోజులపాటు నిర్వహించనున్న ఈ శిబిరం మంగళవారం గ్రామ పంచాయతీ భవనంలో ప్రారంభోత్సవ కార్యక్రమంతో ఆరంభమైంది.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. గ్రామీణాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత ముఖ్యమని, ఈ శిబిరం ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు.గ్రామ సర్పంచ్ సిటీ స్వరూప వెంకట్రావు మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ శిబిరం కోసం ఎంపిక చేసినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల పాటు జరిగే స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, సామాజిక సర్వేలు, ఆరోగ్య అవగాహన శిబిరాలకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (కోఆర్డినేటర్) డా. ఈ. రాజకుమార్ మాట్లాడుతూ శిబిరంలో భాగంగా గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, ప్లాస్టిక్ రహిత గ్రామంపై అవగాహన కార్యక్రమాలు, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ సుధవేని మహేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుదవేణి భూమయ్య, జె. నగేష్, కొమ్ముల మోహన్ రెడ్డి, వార్డ్ సభ్యుడు వల్ల కొండ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరై శిబిరం విజయవంతం కావాలని సంకల్పించారు.

# సింగరేణిలో మా అధికారుల సమస్యలు పరిష్కరించండి

**- జీఎం సుంకర మధుసూదన్ కి వినతిపత్రం**

**- ఆర్జీ-3 అధికారుల సంఘం అధ్యక్షుడు కోల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో మా అధికారుల సమస్యలు పరిష్కరించాలని ఆర్జీ-3 అధికారుల సంఘం(సిఏంఓఏఐ) అధ్యక్షులు కోల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ కు వినతిపత్రం అందించారు. కోల్ ఇండియా కంపెనీలో చెల్లించుచున్న అన్ని భత్యాలు పే అప్ -గ్రేడేషన్, పి.ఆర్.పి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన ఇతర భత్యాలు అధికారులకు కూడా అమలు చేయాలని, వివిధ పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని, ఛార్జ్ షీట్ విచారణలను పారదర్శకంగా నిర్వహించి త్వరితగతిన ముగించాలని, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం సెక్రటరీ ఎస్.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బి.టి. మురళి కృష్ణ, ట్రెజరర్ బి. విక్రమ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సి.జె.సురేఖ, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అధికారుల సమస్యలు పరిష్కరించాలి

**- ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య కు వినతి పత్రం అందించిన అధికారులు**

**- అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే అధికారుల సమస్యలను పరిష్కరించాలని అధికారుల సంఘం(సిఏంఓఏఐ) ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు అన్నారు. ఈ సందర్భంగా అధికారుల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య కు వినతిపత్రం అందచేశారు. గత రెండు సంవత్సరాలుగా అధికారుల సమస్యలు పరిష్కరించడం లేదని, కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణి లో కూడా పే-అప్ గ్రేడేషన్ అమలు చేయాలని, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి పి.ఆర్.పి కోల్ ఇండియాలో 2 సంవత్సరాల ముందే చెల్లించిన సింగరేణిలో ఇంకా చెల్లించలేదని, కోల్ ఇండియా కంపెనీలో చెల్లిస్తున్న అన్ని భత్యాలు సింగరేణి అధికారులకు చెల్లించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన ఇతర భత్యాలు అధికారులకు అమలు చేయాలని, వివిధ పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని, ఛార్జ్ షీట్ విచారణలను పారదర్శకంగా నిర్వహించి త్వరితగతిన ముగించాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కరించని యెడల కార్యాచరణ ప్రకటించి, ఆందోళనలు తీవ్రతరం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఏంఓఏఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఆర్జీ-2 ఏరియా అధికారుల సంఘం అద్యక్షులు రాముడు, ఏరియా కార్యదర్శి సంజీవ్ కుమార్, ఏరియా డెలిగేట్స్, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి జిఎం ను కలిసిన 7వ డివిజన్ కార్పొరేటర్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మంగళవారం ఇక్కడి 7వ డివిజన్ కార్పొరేటర్ వేగోలపు రమాదేవి-శ్రీనివాస్ (గంగ శ్రీను) సింగరేణి సంస్థకు చెందిన ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం కాలనీలో ఉన్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా గ్రౌండ్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు, మహిళల కోసం సేవా సమితి గది నిర్మాణం, ఇంటర్నల్ రోడ్ల అభివృద్ధి, సంజీవ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. జిఎం లలిత్ కుమార్ సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల పోచయ్య, ఆంజనేయులు, రాజేష్, వినేశ్, వినోద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అదే విధంగా మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ను శాలువాతో సన్మానించారు. ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మల్లేశం 'మెజారిటీ' జోరు.. అలుగునూర్‌లో సంబరాల హోరు

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ నగర పాలక సంస్థ ఎన్నికల్లో 8వ డివిజన్ (అలుగునూర్) నుండి కాల్వ మల్లేశం 1095 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల అలుగునూర్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గట్టేపల్లి దీపక్, నాయకుడు గట్టేపల్లి దిలీప్ ఆధ్వర్యంలో డివిజన్‌లో సంబరాలు ఘనంగా నిర్వహించారు.కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, నినాదాలు చేస్తూ కాల్వ మల్లేశం కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి విజయోత్సాహాన్ని పంచుకున్నారు. అనంతరం స్థానిక నాయకులు మల్లేశంను గజమాలతో ఘనంగా సత్కరించి, భారత రాజ్యాంగ గ్రంథాన్ని బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కాల్వ మల్లేశం మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన అలుగునూర్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సల్ల మహేందర్, సిల్ల పర్శరాములు, జాప శేఖర్ రెడ్డి, సిల్ల వినోద్, తమ్మినవేని అంజి యాదవ్, తొర్తి ప్రశాంత్, తాటిపెల్లి శంకర్, సిరిసిల్ల శ్రీనివాస్, నారాయణ, దాసం శ్రీకాంత్, దాసం జితేందర్, దొగ్గల ఆంజనేయులు, సొల్లు శ్రీనివాస్, గట్టేపల్లి రాజు, బందేల సిద్ధార్థ్, గూడెం సాయి రామ్, దాసం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ మెరుపు దాడి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం మెరుపు దాడులు చేశారు. కార్యాలయంలో జరుగుతున్న అక్రమాల పై పలు ఫిర్యాదులు రావడంతో ఏసీబీ బృందం దాడులు చేసినట్లు తెలుస్తుంది. ఈ తనిఖీల్లో కార్యాలయ నిర్వహణలో ఉన్న అనేక లోపాలు, అధికారుల నిర్లక్ష్యం ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించకపోవడం, ఉద్యోగుల హాజరు నమోదులో నిబంధనలు పాటించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. రైతులకు సంబంధించిన కీలక పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు, రైతు బీమా, ఫార్మ్ మెకానైజేషన్ వంటి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ లో ఉండటం నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, బాధ్యులపై కేసులు నమోదు చేయకుండా కాలయాపన చేయడం వెనుక ఉన్న కారణాలపై ఎసిబి అధికారులు ఆరా తీశారు. ఈ తనిఖీలకు సంబంధించి సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. రైతులకు సేవలు అందించడంలో ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే 1064 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్లు ప్రేమ్ కుమార్, తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల టి ఆర్ నగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు డీలర్ రవి కొడుకు నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ జెల్లా అనుదీప్ ఇటీవల ధరూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట మాజీ ఎ ఎం సి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, కౌన్సిలర్ చాంద్ పాషా, శ్రీరామ్ భిక్షపతి, నాయకులు, తదితరులు ఉన్నారు.

# సర్పంచ్‌లకు ముగిసిన 5 రోజుల శిక్షణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సర్పంచులకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ మంగళవారం ముగిసింది.రామగిరి మండలం నుంచి 15 గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమం పెద్దపల్లి మదర్ థెరిసా కాలేజ్ లో ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీపీఓ వీర బుచ్చయ్య, డిఎల్ పిఓ మారు పట్ల కొమురయ్య, బండి దేవికదేవి, ఉపాధి ఎపిడి కొమ్మెర సత్యానారాయణలు మాట్లాడుతూ, గ్రామ పాలనలో పారదర్శకత, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన, గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, హరితహారం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, గ్రామ స్థాయి రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాలపై సర్పంచులకు సమగ్రంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచుల బాధ్యతలు, అధికారాలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల



రూపకల్పన, సామాజిక పర్యవేక్షణ వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించి గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం వంటి అంశాలపై కూడా మార్గదర్శకాలు ఇవ్వబడుతున్నాయి. ఈ శిక్షణ ద్వారా గ్రామ పాలనలో నాణ్యత పెరుగుతుందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సర్పంచులు సన్నద్ధం అవుతారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో అనుభవాలు పంచుకునే కార్యక్రమాలు, చర్చలు, ప్రాయోగిక తరగతులు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పల్లె ప్రతిమ-పివిరావు(రత్నాపూర్), కొండవేన దివ్య-సుధాకర్(నాగేపల్లి), రేండ్ల శారద- కుమారస్వామి(కలవచర్ల), కొండ మంజుల- శ్రీనివాస్ (చందనాపూర్), మంథని చంటి(బేగంపేట), ఇల్లందుల సంజీవ్(ఆదివారంపేట), చిందం మహేష్(పన్నూరు),సుంకరి మహేందర్ (ముస్త్యాల), వనం రామ్ చందర్ రావు(లద్నాపూర్), పుల్లెల భాగ్యలక్ష్మి-కొమురయ్య(రాజాపూర్), వీరగోని రమాదేవి-శ్రీనివాస్(లొంకకేసారం),రొడ్డ మౌనిక-కుమార్(నవాబుపేట), ముస్కుల నరేందర్ రెడ్డి(సుందిళ్ల), తాండ్ర యమున- శ్రీనివాస్ (జల్లారం), కన్నూరి రవీందర్(బుధవారంపేట), తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల సర్వే, మూసివేత ప్రణాళికపై అవగాహన సదస్సు

**- డీజీఎంఎస్ నిబంధనలు, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**- డిఎంఎస్ ఎన్. నాగేశ్వరరావు**

**సూర్య-గోదావరిఖని:**

బొగ్గు గనుల మూసివేత ప్రక్రియలో భూసమతలీకరణ, పునర్వనీకరణ, నీటి వనరుల సంరక్షణ వంటి అంశాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్) హైదరాబాద్ రీజియన్-II డిఎంఎస్ ఎన్.నాగేశ్వరరావు సింగరేణి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ఇల్లందు క్లబ్‌లో బొగ్గు గనుల సర్వే, శాస్త్రీయ గని మూసివేత విధానాలు, భద్రతా ప్రమాణాలపై కీలక అవగాహన కార్యక్రమం జరిగింది. గనుల భద్రతా నియంత్రణ సంస్థ డీజీఎంఎస్ నిబంధనల అమలు, పర్యావరణ పరిరక్షణ, మైన్ సర్వేయింగ్, అబాండన్‌మెంట్ మైన్ ప్లాన్(ఏఎంపి) అమలుపై సవివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ ఎన్.నాగేశ్వరరావు తోపాటు విశిష్ట అతిథిగా




డీజీఎంఎస్ సౌత్ సెంట్రల్ జోన్ హెడ్ సర్వేయర్ టి.శ్రీనివాస శర్మ, గౌరవ అతిథిగా సింగరేణి కార్పొరేట్ జిఎం(సర్వే) ఎన్.రాఘవేంద్రరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల జ్ఞాపకార్థం ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బొగ్గు గనుల సర్వే విధానాలు, మూసివేత ప్రణాళికలు, భద్రతా చర్యలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, శాస్త్రీయ గని మూసివేత ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. గనుల మూసివేత తరువాత భూభాగాన్ని సమాజ ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ముఖ్యఅతిథి నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా హాజరైన అధికారుల నుండి అభిప్రాయాలు, సలహాలు కోరడం జరిగింది. రామగుండం ఏరియా-1జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం, బెల్లంపల్లి రీజియన్, కొత్తగూడెం ఏరియాలకు చెందిన సర్వే అధికారులు, ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్, ఏరియా రక్షణ అధికారులు, వివిధ గనుల ఏజెంట్లు, డిజిఎం సర్వే అధికారులు పాల్గొన్నారు. గనుల భద్రత, పర్యావరణ పరిరక్షణ, శాస్త్రీయ గని మూసివేతపై ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గనుల నిర్వహణలో పారదర్శకత, భద్రతా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

# అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ పట్నాలు, బోనాల మహోత్సవం

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి పట్నాలు, బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌడ కులస్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు గ్రామ ప్రజలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చి భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. పండుగ సందర్భంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, నెత్తిన బోనాలు ఎత్తుకొని " ఎల్లమ్మ తల్లి" నినాదాలతో ఊరేగింపుగా బయలుదేరారు. ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకొచ్చిన మహిళలు డప్పు చప్పుళ్లు, తాళాలు, మంగళ వాయిద్యాల నాదాలతో గ్రామ వీధుల గుండా అంగడి బజార్ వైపు ప్రస్థానం చేశారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. యువకులు, బాలలు సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. కొందరు భక్తులు పోతరాజుల వేషధారణలో పాల్గొని అమ్మవారి శక్తిని ప్రతిబింబించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి కుటుంబ సౌఖ్యం, పంటల పుష్కల దిగుబడులు, గ్రామ శాంతి కోరి ప్రార్థనలు చేశారు.అంగడి బజార్‌లో గావు పట్టే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు హాజరై అమ్మవారికి పూజలు చేసి ఆశీస్సులు పొందారు. మొత్తం మీద కొడిమ్యాలలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పట్నాలు, బోనాల మహోత్సవం భక్తి, ఆనందం, ఐక్యతల సమ్మేళనంగా ఘన విజయాన్ని సాధించింది. ప్రజలు ఏకమై నిర్వహించిన ఈ వేడుకలు ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచాయి.





## శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు భూమి కేటాయింపు

**- సాంకేతిక విద్యార్థుల కష్టాలకు ఇక సెలవు**

**- ఉపకులపతి ఉమేశ్**

**సూర్య కరీంనగర్**

హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి, ఉన్నత విద్యా విస్తరణకు దోహదపడే కీలక నిర్ణయాన్ని తెలంగాణ కాబినెట్ 36 ఎకరాల భూమిని శాతవాహన సాంకేతిక కళాశాలకుకు కేటాయించింది. ఈ భూమిలో నూతన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ నిర్మాణం చేపట్టనున్నారు.ఈ కళాశాల ద్వారా హుస్నాబాద్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రానుంది. సాంకేతిక విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. స్థానిక యువతకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే కాకుండా, నూతన విద్యా కేంద్రంగా విద్యారంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని, అది ప్రాంతీయ అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ దీనికి సహకారం అందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మంత్రివర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నేటి నుండి శ్రీ "వెంకటేశ్వర స్వామి"కళ్యాణ ఉత్సవాలు"

**- 3 రోజులపాటు ఉత్సవాలు**

**- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు**

**- ఆలయ చైర్మన్ రాజేందర్రావు**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 54వ వార్షికోత్సవ అధ్యయన కళ్యాణం మహోత్సవ ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. బుధవారం ఉదయంవిశేష అభిషేకం పుష్పార్చన సాయంత్రం ఆధ్యయనోత్సవము ద్రావిడ వేద పారా యణం ప్రారంభము స్వామివారి ఆరాధన నివేదన తీర్థ ప్రసాద వితరణ 26న గురువారంఆరాధన సహస్రనామార్చన ద్రావిడ వేద పారాయణం పూర్ణ శరణాగతి శ్రీ సుదర్శన హవనము పూర్ణాహుతి సాయంత్రం ద్రావిడ వేద శాత్తుమర27న శుక్రవారం ఉదయం వేద పారాయణం, విష్ణు సహస్ర నామార్చన చక్రస్నానము అనంతరము కళ్యాణముమధ్యాహ్నం 12 గంట లకు శ్రీ స్వామివారి కళ్యాణము తీర్థ గోష్టి ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ చైర్మన్ రాజేందర్ రావు తెలిపారు. స్వామివారి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కళ్యాణం ఉత్సవంలో ఆహ్వానించువారు బీరెడ్డిసుమన- ప్రేమ్ సాగర్ రెడ్డి,ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కరీంనగర్ భక్త బృందం పాల్గొంటారని తెలిపారు.

## అధిక యూరియా వాడడం వల్ల రైతుకు నష్టం

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల్ రావుపేట రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారంజిల్లా వ్యవసాయ అధికారి డి.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు శాస్త్రవేత్తల ద్వారా అధిక యూరియా వాడకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అధిక శాతం పంటలకు వాడటం వల్ల అనర్థాలు,బంతి సాగు ప్రస్తుత పరిస్థితుల్లో వివిధ పంటలలో తీసుకోవాల్సిన చర్యల పైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు భాగ్యలక్ష్మి ఫెర్టిలైజర్ డీలర్లకురైతులకు యూరియా యాప్ వాడకంలో కలిగే సమస్యలను తెలుసుకుని వారి సందేహాలను నివృత్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు కార్డులు ఇంకా నమోదు చేసుకోని రైతులు ఈ నెల 28 వరకు చివరి తేది ఉన్నందున వెంటనే ఏఈవో ని కాని లేక మీ సేవలో సంప్రదించి చేసుకోగలరని లేని యెడల కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే పథకాల లబ్ధిని కోల్పోవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి త్రివేదిక ఏఈఓ టి.అనంతరాజ్ మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



# బహుజన ఏకలవ్య ఫౌండేషన్ దత్తతకు తీసుకున్న విద్యార్థికి ఆర్థిక సహాయం

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన నిరుపేద బీటెక్ విద్యార్థినికి బహుజన ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.6,000 ఆర్థిక సహాయం అందజేశారు. మంథని లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ మంథని (జేఎన్‌టీయూ)లో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న తానిపర్తి అభినయ (తండ్రి: లక్ష్మణ్ రావు)ను సంస్థ దత్తత తీసుకున్న విషయం తెలిసిందే.విద్యార్థినికి ఉన్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఆమె విద్యాభ్యాసం నిరంతరంగా కొనసాగేందుకు సహాయార్థం సంస్థ నిధుల నుండి రూ.6,000 చెక్కును అందజేశారు. ఈ ఆర్థిక సహాయం మల్లవరపు సింధు కీర్తి చంద్రల వివాహ మహోత్సవం సందర్భంగా సంస్థ తరపున ప్రత్యేకంగా ప్రక



టించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేసి, ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ చెక్కును సుల్తాన్‌పూర్ గ్రామ ఉప సర్పంచ్ తానిపర్తి రమేష్ రావు చేతుల మీదుగా విద్యార్థినికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలవడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజంలోని బహుజన వర్గాల విద్యా అభివృద్ధికి తోడ్పడుతూ, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారికి అవసరమైన ఆర్థిక, విద్యా సహాయాన్ని అందిస్తామని పేర్కొన్నారు.విద్యార్థిని అభినయ తన విద్యను పూర్తి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజానికి సేవ చేయాలని సంకల్పించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు మరియు తల్లిదండ్రులు ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ (వ్యవస్థాపక అధ్యక్షులు) మాను పాటి రాజయ్య, గ్రామ కార్యదర్శి శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్‌కు కృతజ్ఞతలు తెలిపిన కరీంనగర్ జేఏసీ నాయకులు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్‌పై కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నిర్ణయం ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.1056 కోట్ల రూపాయలతో హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ ఇవ్వడం అభినందనీయమన్నారు. సుమారు 17 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ పథకం ద్వారా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.1.2 కోట్లు, 60 సంవత్సరాల లోపు సాధారణ మరణానికి రూ.10 లక్షల బీమా వర్తింపజేయడం శుభపరిణామమన్నారు.హెల్త్ కేర్ ట్రస్ట్ నిధులు ఇతర అవసరాలకు మళ్లించకుండా కేవలం ఉద్యోగుల ఆరోగ్య రక్షణకే వినియోగించాలని, పూర్తిస్థాయి క్యాష్‌లెస్ విధానం అమలు చేసి డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, క్యాబినెట్ మంత్రివర్గానికి, రాష్ట్ర జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బేతిగల్‌లో వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవం

**- భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. గ్రామంలో వెలసిన భూలక్ష్మి- మహాలక్ష్మి, పోచమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా ముగిశాయి. అర్చకులు నరసింహచార్యుల పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. ఉదయం నుంచే అమ్మవార్లకు విశేష అభిషేకాలు,నయనానందకర అలంకరణలు,శాస్త్రోక్త హోమ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వేళ గ్రామ ఆడబిడ్డలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య కోలాహలంగా పోచమ్మ అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించి, తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ వేడుకతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొప్పరి సరమ్మ, ఉప సర్పంచ్ మడ్డి మహేష్, మాజీ సర్పంచ్ సంపత్ రావు, మాజీ ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి లతో పాటు వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## రజకులపై దాడికి నిరసనగా ధర్నా

**- రజక సంఘం ఆధ్వర్యంలో ధర్నా.**

**సూర్య రామడుగు**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజకులపై అగ్రవర్ణ కులాల దాడిని నిరసిస్తూ రామడుగు మండల కేంద్రంలో మంగళవారం వివిధ మండలాల రజక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు గంటకు పైగా ధర్నా నిర్వహించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో పోలీసులు వచ్చి ఆందోళన కారులను శాంతింప చేశారు.ఈ సందర్భంగా వివిధ మండలాలరజక సంఘం అధ్యక్షులు మల్లేశంరాజేశం రమేష్‌లు మాట్లాడుతూ రజకులపై దాడి చేసి చిన్నారిని చంపేసిన ఘటన హేయనీయమని దోషులను వెంటనే శిక్షిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు, గంగాధర, పెగడ పల్లి మండలాల అధ్యక్షులు ఎడవెల్లి మల్లేశం, రాగల్ల రమేష్, లింగంపల్లి రాజేశం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి కింద పడి లచ్చగౌడ్‌కు తీవ్ర గాయాలు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర లచ్చగౌడ్ విధులలో భాగంగాతాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారిపోవడంతో చెట్టుపై నుండి కింద పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్థులు ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.
ఈ ఘటనపై గౌడ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన లచ్చగౌడ్ చికిత్స ఖర్చులు కుటుంబ పోషణ కోసం ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

## గంగారం తండాకు కొత్త రేషన్ షాపు మంజూరు చేయాలని ఆర్డీఓను కలిసిన సర్పంచ్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాలలో ఆర్డీఓ మధుసూదన్‌ను గంగారం తండా గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్ మంగళవారం మర్యా దపూర్వకంగా కలిశారు. గంగారం తండాలో 100 శాతం గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయని, సుమారు 260 కుటుంబాలు రేషన్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన వివరించారు.గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు గంగారం తండాకు ప్రత్యేకంగా ఒక కొత్త రేషన్ షాపును మంజూరు చేయాలని సర్పంచ్ వినోద్ నాయక్ ఆర్డీఓను కోరారు. గ్రామ ప్రజల అభ్యర్థనను పరిశీలించి రేషన్ షాపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ మధుసూదన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పర్లపల్లిలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**సూర్య తిమ్మాపూర్**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు & క్రీడా మంత్రిత్వ శాఖ-మై భారత్ ఆధ్వర్యంలో ఈ నెల 28-02-2026, 01-03-2026 తేదీలలో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయి.యువతి, యువకుల కోసం కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షాట్‌పుట్ క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతాయి.ఈ కార్యక్రమాన్ని పర్లపల్లి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.పోటీల్లో పాల్గొనదలచిన వారు రంజిత్-9492789280,నాని-9989139012,సాయి తేజ -8179798180 క్రింది నంబర్లను సంప్రదించవచ్చు.జిల్లా యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య కరీంనగర్**



పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు వారి యొక్క ట్రాక్టర్లలో మానేరు వాగు నుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తూ కరీంనగర్ వైపు వచ్చుచుండగా మగ్దుంపురు గ్రామం వద్ద విజిలెన్స్ అధికారులు పట్టుకొని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో తదుపరి చర్య నిమిత్తం అప్పగించగా సిఐ నిరంజన్ రెడ్డి అట్టి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లను స్వాధీనపరచుకొని మట్టి ట్రాక్టర్ల యజమానులపై, ఐదుగురు డ్రైవర్ల పై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను, నేరస్తులను తదుపరి చర్య నిమిత్తము కోర్టులో అప్పగించబడును గత కొద్దిరోజుల నుండి గొల్లపల్లి మానేరు వాగు నుండి చాలామంది అక్రమంగా రవాణా చేస్తూ పలు సందర్భాలలో కేసులు నమోదు అయి రెండవసారి కూడా దొరికినచో వారిని ఎమ్మార్వో గారి వద్ద వారికి లక్ష రూపాయల వరకు పైన వేయడం జరుగుతున్నది అయినను అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న దళారులను, వారికి సహకరిస్తున్న వారు ఇక నుండి మానుకోకపోతే వారిపై అవసరమైతే పిడి యాక్ట్‌లు కూడా నమోదు చేసి వారిని జైలుకు పంపుతామని హెచ్చరించారు. వారు ఎంతటి వారైనా ప్రభుత్వానికి నష్టం వాటిల్లునట్టు చేసినట్లయితే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

## కొండపాకలో అక్రమ ఇసుక ట్రాక్టర్ల సీజ్

**- ముగ్గురిపై కేసు నమోదు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను మంగళవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...ఉదయం సుమారు 5.30 గంటల ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న క్రమంలో తనిఖీలు చేపట్టామని,ఈ దాడుల్లో మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, వాటి యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. డ్రైవర్ రాచర్ల సాగర్, యజమాని మీరల హరీష్ (గ్రామం: కొండపాక), రెండవ ట్రాక్టర్ డ్రైవర్ ఎల్కపల్లి రాకేష్, యజమాని కోలుగురి బుజ్జమ్మ (గ్రామం: కొండపాక), మూడవ ట్రాక్టర్ యజమాని కోలుగురి రఘు (గ్రామం: కొండపాక)లుగా గుర్తించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సదరు వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు ఈ సందర్భంగా ఎస్ఐ పేర్కొన్నారు.

## కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి కి ఘన సన్మానం

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ నగర పాలక సంస్థ కొత్తపల్లి 17 వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్ గెలుపు కోసం, అహర్నిశలు ఎంతో, కష్ట పడి కృషిచేసిన సామాజిక వేత్త మాజీ ఉపసర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు అనుమండ్ల చంద్రమౌళిని మర్యాదపూర్వకంగా కలిసి వారి దంపతులను ఘనంగా సన్మానించారు. అనుమండ్ల చంద్రమౌళి మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని, నీవు చేసే ప్రతి పనిలో కార్పొరేటర్ వెన్నంటే ఉండి సమాజ సేవలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్కూరి శ్రీనివాస్, పెంటి శ్రీకాంత్, దాసరి రాకేష్ పాల్గొన్నారు.

# ప్రాణ భద్రత కోసం-హెల్మెట్ తప్పనిసరి!

**- అరైవ్-అలైవ్... సురక్షితంగా ఇంటికి చేరుకుందాం - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని**



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహిస్తున్న "అరైవ్-అలైవ్" రెండవ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇక్కడి వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ టీ జంక్షన్ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని ఆయన వివరించారు. హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి అక్కడికక్కడే హెల్మెట్‌లు పంపిణీ చేసి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చలాన్ విధించడం పోలీసుల విధి మాత్రమేనని, దాని వల్ల పోలీసులకు లాభనష్టం ఏమీ ఉండదని తెలిపారు. అయితే ప్రమాదం సంభవించినప్పుడు గాయాలు లేదా ప్రాణనష్టం జరిగితే అది కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగులుస్తుందని హెచ్చరించారు. ఇంటి నుంచి వాహనంతో బయటకు వచ్చే ప్రతి సారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సేఫ్టీ లాక్ బిగించి సరిగ్గా ఉపయోగించాలని సూచించారు. అలాగే బంధువులు, స్నేహితులు కూడా హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్సై రమేష్ రాముని, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు

**- ప్రారంభించిన ఎస్సై**

**సూర్య ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట లోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో ముత్యం ప్రశాంత్ అతని సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం తో ఏర్పాటు చేయగా ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడిరాజు లు కలిసి మంగళవారం సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కుల సంఘాల దేవాలయాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇల్లంతకుంట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గౌడ కులస్తులకు తెలుపగానే వెంటనే స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ముత్యం మల్లయ్య కొడుకు ముత్యం ప్రశాంత్ అతని సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మెచ్చుకోదగ్గ విషయమని పేర్కొన్నారు. కుల సంఘాల వారు కూడా ఇదే విధంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దాతలు ఎవరైతే ముందుకు వస్తారో వారికి గ్రామపంచాయతీలో సముచిత స్థానం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, మాజీ అధ్యక్షులు అంతటి బాలయ్య, రాజయ్య, బండారి సత్తయ్య,, మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్, ముంజ భాస్కర్, బండారి శ్రీనివాస్, వార్డు సభ్యులు అంతటి శ్రీకాంత్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత పీర్ మహమ్మద్ చొరవ

**- 11వ వార్డులో సీసీ రోడ్డుకు మోక్షం**

**- ఏళ్ల నాటి నిరీక్షణకు తెర - స్థానిక వార్డు ప్రజల హర్షం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ పరిధిలోని 11వ వార్డు ప్రజల ఏళ్ల నాటి నిరీక్షణకు తెరపడింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీర్ మహమ్మద్ చొరవతో, మంగళవారం వార్డులో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో రూ. 6 లక్షల నిధులను ఈ పనుల కోసం మంజూరు చేయించారు. సుమారు 110 మీటర్ల పొడవున నాణ్యమైన సీసీ రోడ్డును చేపట్టారు.గత కొంతకాలంగా స్థానికులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి పీర్ మహమ్మద్ నిరంతరం కృషి చేశారు.ఈ సందర్భంగా పీర్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించిన ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానిక వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఉపాధ్యాయుడు ఎంపిక

**సూర్య,రాయికల్**



ఈ నెల 28న జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు రూపొందించిన పరిశోధన పత్రం "సృజనాత్మక బోధన" ఎంపిక కావడం జరిగింది అని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజ శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 28న హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థలో అభయ్ రాజ్ తన ప్రదర్శనను వివరిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాధికారి రాము,మండల విద్యాధికారులు రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్ తదితరులు అభినందించారు.

## మహిళా న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

**- నిందితులను కఠినంగా శిక్షించాలి**

**- వేములవాడ న్యాయవాదుల విధుల బహిష్కరణ**

**సూర్య, వేములవాడ**



నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది జి కళ్యాణిపై ఈనెల 22న జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం వేములవాడ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించారు. సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం నాయకత్వంలో న్యాయవాదులు కోర్టు ప్రధాన ద్వారం ముందు గుమిగూడి పెద్ద పెట్టున నినాదాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ సమాజంలో న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై, ముఖ్యంగా మహిళా న్యాయవాదులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణిపై దాడి చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన "న్యాయవాదుల రక్షణ చట్టాన్ని" తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పిట్టల మనోహర్, పెంటరాజు, కొడిమ్యాల పురుషోత్తం పాల్గొన్నారు. మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, స్రవంతి, అపర్ణ, నాయిమా నాసారి తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## అకాల వర్షంతో నేలమట్టమైన మొక్కజొన్న

**సూర్య, ఇల్లందకుంట**



సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో మొక్కజొన్న పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టపడి వేసిన పంట ఒక్క వర్షానికి నేలపాలు అయితే అది చూసి రైతులు తట్టుకోలేకపోతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు వోర్చి వేసిన పంట చేతికందచ్చే సమయానికి ఇలా నేలమట్టం అయితే తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఎలాగైనా ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడి రాజీనామా

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పరకాల రవీందర్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా పనిచేయడం జరిగిందని నా యొక్క వ్యక్తిగత కారణాల వల్ల సంఘ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని,ఈ విషయాన్ని మీడియా ద్వారా ఉపాధ్యాయ సమాజానికి తెలిపరుస్తున్నానని అన్నారు.

## విలాసాగర్ నాల్గవ అంగన్వాడీలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

**- సర్పంచ్ ఏనుగుల కనకయ్య**

**సూర్య బోయినపల్లి**



మండలము విలాసాగర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి పర్యవేక్షణ కమిటీని మంగళవారం రోజున ఏర్పాటు చేశారు .సర్పంచి ఏనుగుల కనకయ్య, పంచాయతీ సెక్రెటరీ మిడిదొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల ప్రతి ఒక్క పిల్లని ప్రైవేటుకు పంపించకుండా అంగన్వాడికి పంపించాలని గర్భిణీ బాలింతలకు సంబంధిత ఆరోగ్య లక్ష్మీ భోజనాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.ఏఎన్ఎం ఏ ఒక్క తల్లి కూడా ఆబార్షన్ చేయించుకోకూడదు. ప్రతి తల్లి రక్త హీనత రాకుండా ఆకుకూరలతో వండిన పప్పన్నం అంగన్వాడిలో తినాలని తెలిపారు. ఇట్టి సమావేశములో ఆశ వర్కర్ వివో అధ్యక్షురాలు ఆకుల లలిత, సిఏ దుమాల అనిలా, వార్డ్ మెంబర్ సుంకపాక హేమలత, అంబేద్కర్ మిషన్‌కు సంబంధిత సుంకపాక చక్రవర్తి, అంగన్వాడి స్కూల్ కు వేసవికాలంలో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఫ్యాను అందజేసిన రామంచ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలకే పరిమితమా..?

**- రైతు భరోసా నిధులు తక్షణం విడుదల చేయాలి!**

**- బిఆర్ఎస్ కొడిమ్యాల మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్**

**సూర్య కొడిమ్యాల**



మొన్నటి మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా అంశంపై నిర్ణయం తీసుకుంటారని ఆశించిన చిన్న, సన్నకారు రైతులు నిరాశ చెందారని బిఆర్ఎస్ కొడిమ్యాల మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మంగళవారం అన్నారు. డిసెంబర్‌లో విడుదల చేయాల్సిన రైతు భరోసా నిధులు ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతుబంధు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, నాట్లు పూర్తి అయ్యేలోపు నిధులు విడుదల చేస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను తక్షణం విడుదల చేసి చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవాలని పులి వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## మా సమస్యను తీర్చి మాకు ఉపాధి కల్పించండి

**- మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని వినతి**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లోని సనుగుల, దేవుని తండా ఇరు గ్రామాలు 2019 వరకు ఉమ్మడి గ్రామాలుగా కొనసాగుతూ వచ్చాయి. ఆ తరువాత 2019 ఉమ్మడి సనుగుల నుంచి దేవుని తండా గ్రామపంచాయతీ వేరైనందున అప్పటినుండి సనుగుల ముదిరాజ్ దేవుని తండా లంబాడ కులస్తులకు ప్రతిసారి ఏదో రకమైన తగాదాలు ఏర్పడుతున్నాయని, అందు వలన దేవుని తండా గ్రామ పరిధిలో రెండు చెరువులు ఉండగా, సనుగుల గ్రామ పరిధిలో రెండు చెరువులు కలవు,ఈ చెరువులను ఇరు గ్రామాలకు ఒక్కో గ్రామానికి రెండింటి చొప్పున విభజించి ఇరుకులాలకు ఈ తగాదాల వల్ల ఎలాంటి ప్రాణహాని జరగకముందే మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేసుకోవడానికి ఉపాధి కల్పించగలరని జిల్లా మత్స్య పారిశ్రామిక అధికారి డి.ఎఫ్.ఓ ను కోరగా ఎలాంటి స్పందన లేకపోవడంతో, జాతీయ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ అధికారికి జాటోత్ హుస్సేన్ నాయక్ కు సమస్య పరిష్కారం, ఉపాధి కల్పించామంటూ వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూక్య మోహన్ సర్పంచ్, నునావత్ బిక్యా ఉప సర్పంచ్ మత్స్యశాఖ అధ్యక్షులు భూక్య గోపాల్, సభ్యులు మోబిలాల్,ఫుల్ సింగ్ సోమ్లాగేన్య,రాంజీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకులందరూ...రెడ్డి కులస్తులను వెలివేయాలి

**-వారి కుటుంబాలకు కులవృత్తి బంద్ చేయాలి -జిల్లా బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ దాసరి ఉష**

**-జిల్లా బీసీ సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలో రజకులపై దాడి చేసిన రెడ్డి కులస్థులను వెలివేయాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ దాసరి ఉష, జిల్లా బీసీ సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, పెద్దపల్లి జిల్లా రజక సంఘం జిల్లా సమన్వయ కర్త నాగెల్లి సాంబయ్య లు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లన్న జాతర లో రజకుల పై జరిగిన దాడిని, అదేవిధంగా కుల పిచ్చితో మైకంతో తలకెక్కిన పొగరుతో రెండు నెలల పాపపై పైశాచికంగా దాడి చేసిన సంఘటన పై వారు ఆగ్రహం వెళ్ల బుచ్చారు. ఈ మేరకు సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో గల అంబేద్కర్ పూలే విగ్రహాలకు సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావుతో కలిసి వినతి పత్రాలు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి బాధిత రజకులకు న్యాయం చేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండల రజక సంఘం నాయకులు కోరారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కూడా రాష్ట్రంలో దేశంలో రజకుల పై దాడులు అదే విధంగా గ్రామ బహిష్కరణలు వెట్టిచాకిరి పనులు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. ఇలాంటి కుల పిచ్చితో జరిగే ఘటనలను పూర్తిగా ఖండిస్తు న్నామని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న రెడ్డి జనాభా రెండు శాతం ఉంటే ఇదే రాష్ట్రంలో 30 లక్షల జనాభా కలిగిన రజకులు ఒక్కసారి పిడికిలెత్తి జై కొడితే బీసీలు అంత ముందుకు వస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రజక కుల పెద్దలు ఆలోచించి రెడ్డి సామాజిక వర్గానికి రజక కుల వృత్తి పనులు నిలిపివేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు అన్నారు. ఇప్పటికైనా బాధితుల పక్షాన చట్టం ప్రభుత్వం నిలబడి వారికి న్యాయం చేసి నిందితులను కఠినంగా కఠినంగా శిక్షించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ టిఆర్ఎస్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ పివిరావు, సీనియర్ జర్నలిస్ట్ రజక సంఘం సభ్యులు నల్లూరి లింగయ్య, బీసీ సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు నూనె రాజేశం, బీఎస్పీ నాయకులు జనగామ రవి కుమార్, బిఆర్ఎస్ నాయకులు ఆసం తిరుపతి, బీసీ జేఏసీ నాయకురాలు అరుణ, పెద్దపల్లి రజక సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, పెద్దపల్లి రజక విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బండి రంజిత్ కుమార్, రామగిరి మండల అధ్యక్షుడు ధర్మల రాజయ్య, పట్టణ అధ్యక్షులు పోన్నం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, రజక సంఘం నాయకులు నస్పూరి రాయమల్లు చెలికట్ల మల్లేష్, కొదురుపాక భీమయ్య, అల్వాల రాజు, కొల్లూరి రాములు, ధర్మల శ్రీనివాస్, ధర్మల భూమయ్య, ముస్కె రాజు, రేగళ్ల రాజేశం, లక్ష్మణ్, బండి సాయి, దర్మల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి సెస్ అసిస్టెంట్ లైన్ మెన్ నియమించాలి

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరా వుపేట మం డలంలోని భూక్యా రెడ్డి తండా, కమ్మరి పేట తండా, అజ్మీరా తండా గ్రామాల విద్యుత్ సమస్యల పరిష్కారానికి సెస్ అసిస్టెంట్ లైన్ మెన్‌ను నియమించాలని సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్, జయరాం లు సెస్ ఏఈ దివ్యకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం ఐదు గ్రామాలకు ఒకే ఒక్క లైన్ మెన్ మాత్రమే సేవలందిస్తున్నందున విద్యుత్ లోపాలు తక్షణం సరిచేయడం సాధ్యం కావడం లేదని తెలిపారు. చిన్నపాటి ఫాల్ట్ వచ్చినా గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతుం డటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాబో యే వేసవికాలంలో ఓవర్‌లోడ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినే అవకా శం ఉందని, తాగునీటి మోటార్లు, వ్యవసాయ బోర్లు, గృహ వినియోగానికి అంతరాయం కలగవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. భూక్యా రెడ్డి తండా, కమ్మరిపేట తండా, అజ్మీరా తండాలకు ప్రత్యేకంగా సెస్ అసిస్టెంట్ లైన్ మెన్‌ను నియమించి విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామస్తుల సౌకర్యార్థం వెంటనే నియమించాలని కోరారు.

## అప్పుల వేధింపులకు వివాహిత బలి

**సూర్య మల్యాల**

అప్పు ఇచ్చిన వారి వేధింపులు తాళలేక ఓ వివాహిత కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మాల్యాల మండలం రాజారాం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నూకపల్లి అర్బన్ కాలనీకి చెందిన కనగల అనూష (39) జగిత్యాలలో టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తోంది. గతంలో విజయవాడకు చెందిన శిరీష అనే మహిళ వద్ద అనూష రూ. ఒక లక్ష అప్పు తీసుకుంది. ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంత డబ్బు చెల్లించినా, మిగిలిన బాకీ కోసం శిరీష తన అనుచరులు నౌషిత, సతీష్, ఓంకార్‌లతో కలిసి మంగళవారం ఉదయం అనూషను కలిసి తీవ్రంగా వేధించారు.?"డబ్బులు కట్టకపోతే చావనైనా చావు" అంటూ వారు దుర్భాషలాడటంతో తీవ్ర మనోవేదనకు గురైన అనూష, జగిత్యాలకు ఆటోలో వెళ్తూ మార్గమధ్యలో రాజారం గ్రామ శివారులోని కాకతీయ కాలువలో దూకి మృతి చెందింది మృతురాలి భర్త లక్ష్మణ్ బాబు ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. నరేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఆశ వర్కర్ల అరెస్టులకు నిరసనగా ధర్నా

**సూర్య, ముస్తాబాద్**



అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్న ఆశ వర్కర్ల అరెస్టులను ఖండిస్తూ ఆశా వర్కర్లు ఆందోళనకు దిగారు.మంగళవారం స్థానిక మండల కేంద్రంలో తెలంగాణ తల్లి ప్రధాన కూడలి వద్ద ఆశాలు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదా లు చేశారు.తమ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో శాంతియుతంగా నిరసన తెలపడానికి సిద్ధమవుతుండగా తమను అరెస్టు చేయడం అన్యాయ మని ఆశ వర్కర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని,పెండింగ్ డిమాండ్లపై ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగాయి.

### యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్

## క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఫోరం కృషి అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ జంగ చక్రధర్ రెడ్డి, ఆరెల్లి మల్లేష్, కో-కన్వీనర్లు శనిగారపు నాగేశ్వర్, మండల కన్వీనర్లు తోట వెంకన్న, పెండ్యాల కుమార్, కల్లెపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా స్థాయి భౌతిక శాస్త్ర పరీక్షలో

## ప్రతిభ కనబర్చిన రిషిక్ సాయి

**సూర్య, సెంటినరీ కాలనీ**




పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో తెలంగాణ భౌతిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి భౌతికశాస్త్ర ప్రతిభా పరీక్షలో జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గట్టు రిషిక్ సాయి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుజాత , గైడ్ టీచర్ శ్రీనివాస్, గంగారాం, నాగరాజు, శిరోమణి, శ్రీదేవి, వేణుగోపాల్, శ్రీలక్ష్మి లు గట్టు రిషిక్ సాయి ని అభినందించారు.

## ప్రతిమ ఆసుపత్రి బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతిమ ఆసుపత్రి బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రతిమ ఆసుపత్రి ప్రత్యేక బస్సు సేవలను ఆయన ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య సేవలను పొందాలని ఆయన సూచించారు. ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రజలకు చేరువయ్యేలా తీసుకున్న ఈ చర్యను స్థానికులు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి.రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు సందీప్, నవీన్, సరిత--సంపత్, సత్యమ్మ, రాజ్‌కుమార్, కుమార్, రాజు,సీనియర్ నాయకులు కిషన్‌రెడ్డి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్య, హుజూరాబాద్**



హుజురాబాద్ మున్సిపాలి టీలోని 19వ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హుజురా బాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసి ని అన్నారు. మంగళవా రం 19 వ వార్డులో ఆమె పర్య టించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజ్ కుమార్, ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధుడి పార్థివదేహం మెడికల్ కాలేజీకి దానం

**సూర్య-గోదావరిఖని**



పెద్దపల్లి జిల్లా గుర్రంపల్లి గ్రామా నికి చెందిన ఒడ్నాల చంద్రయ్య (72) అనారోగ్యంతో ఈనెల 21న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఆధ్వర్యం లో ఆయన పార్థివదేహాన్ని దహనం చేయకుండా గోదావ రిఖని పట్టణంలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రామగు ండం మెడికల్ కళాశాల) అనాటమీ విభాగానికి దానం చేశారు. అవ సరమైన ధ్రువీకరణ పత్రాలు, పోలీస్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సేకరించి మంగళవారం మెడికల్ కాలేజీకి అప్పగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ ఈ నిర్ణయాన్ని స్ఫూర్తిదాయకమని కొనియా డుతూ, మరణానంతరం పార్థివదేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయాలని కోరారు. గ్రామ పెద్దల నిర్ణయాన్ని వైద్యులు, అధికా రులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు.

# మంథనిలో ఘనంగా ప్రారంభమైన గరికపాటి ప్రవచనం

**- శ్రీ అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు**

**సూర్య, మంథని**

మంథనిలో మూడు రోజుల పాటు 24, 25, 26 తేదీలలో మహా సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహా రావు గారి ప్రవచనం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మంథనిలోని అయ్యప్ప స్వామి దేవాలయ మణికంఠ కళా ప్రాంగణం కిటకిట లాడింది. ఈ కార్యక్రమానికి భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. గరికిపాటి నరసింహారావు మంథని కి ఆహ్వానించుటకు ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మంథని మున్సిపల్ చైర్మన్, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్ ప్రవళిక, ఆహ్వానితులుగా కొంతం సత్యనారాయణ, కొండ శంకర్



విజయలక్ష్మి , సభ నిర్వాహకులుగా అవధాని మోహన్ శర్మలను నియమించారు. మొదట మంత్రి శ్రీధర్ బాబు తల్లిగారు దుద్దిల్ల జయప్రద స్వామివారిని సన్మానించారు. మంత్రపురి ధర్మ ప్రచార సమితి మంథని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తుల సందడితో పండుగ వాతావరణాన్ని కలిగించింది. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మంథనిలోని మణికంఠ కళా ప్రాంగణం అయ్యప్ప ఆలయ కమిటీ భక్త బృందం పట్టణ పురవీరుల గుండా గరికపాటిని ఊరేగించారు. స్థానిక గాంధీ చౌక్ నుండి భక్త బృందంచే కోలాటాలతో, వేద పండితుల వేదాధ్యయనంతో పురవీధుల నుండి శోభాయాత్రతో శోభాయమానంగా కొనసాగింది. కార్యక్రమం ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి పర్యవేక్షించారు. వారి కుటుంబ సభ్యులను అయ్యప్ప దేవాలయ కమిటీ సన్మానించిన తర్వాత కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కావున మంథని పుర ప్రముఖులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్త బృందం అందరూ ఆహ్వానితులుగా భావించి సహకరించాలన్నారు. డాక్టర్ గరికిపాటి నరసింహారావు ఇచ్చేటువంటి సందేశాన్ని సంతృప్తిగా స్వీకరించి వెళ్ళవలసినదిగా అందరిని ప్రార్థిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.

## వాహనదారులు ప్రమాద నివారణలో భాగస్వాములు కావాలి

**- ట్రాఫిక్ సిఐ సురేష్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఫోర్ వీలర్ వాహనదారులు విధిగా సీటు బెల్టు ధరించి తమ వాహనాలను నడపాలని సిరిసిల్ల ట్రాపిక్ సీఐ మోడం సురేష్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలకు,వాహనదారులకు పలు సూచనలు చేస్తూ ఫోర్ వీలర్ నడిపే వాహనదారులు సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు.ప్రమాద నివారణలో భాగస్వామ్యం కావాలని వాహనదారులకు సూచించారు. అనంతరం ట్రాపిక్ సీఐ సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలో ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు ధరించి వాహనాలు నడిపే విధంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సీటు బెల్టు ధరించి వాహనాలు నడపడం వలన ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడిన వారవుతారని తెలిపారు.జాగ్రత్తలు పాటించకుండా వాహనాలను నడిపి ప్రమాదాల బారిన పడితే జరిగే నష్టం ఎవరూ పూడ్చలేరని,సీటు బెల్టు ధరించి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.వీరి వెంట ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**-కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. భీమిశెట్టి భాస్కరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండు రోజుల్లో అకాల వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడం జరిగిందని,. ఈ సమయంలో ఉద్యాన రైతులు తీసుకోవలసిన పలు జాగ్రత్తలు తీసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. భీమిశెట్టి భాస్కర రావు తెలిపారు. పంటలలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్త తీసుకోవాలి వర్షం పడిన 24 గంటల్లో నీటిని బయటికి పంపించే ఏర్పాటు చేయాలని, బలమైన ఈదురు గాలులకు పెద్ద చెట్ల కొమ్మలు విరిగే అవకాశం ఉందని, చిన్న చెట్లకు కర్రను కట్టి గట్టిగా ఊతం ఇవ్వాలని, ఏదైతే కొమ్మలు విరిగాయో వాటిని కత్తిరించి కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును పేస్టులాగా పూయాలని, కోత కోసిన పండ్లు గాని, కూరగాయలు గాని త్వరగా మార్కెట్ కి చేర్చాలి లేదా తడవకుండా టార్పాలిన్ ను కప్పి ఉంచాలని, మామిడిలో కాయలకు బ్యాగింగ్ చేసి ఉన్నట్లయితే తొలగిం చాలని, లేకపోతే పండ్లు పాడైపోతా యని, పండు ఈగల నివారణకు మలాథియాన్ 2 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయాలని, మామిడి కాయలు తడవడం వలన ఆంత్రక్లోస్ మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున కాపరాక్సీ క్లోరైడ్ మందును 30 గ్రాములు, స్ట్రెప్టోమైసిన్ 10 గ్రాములు 30 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలని తెలిపారు. కూరగాయ పంటల్లో అధిక వర్షాలకు పూత, పిందె రాలిపోయే అవకాశం ఉందని, ఆకులు, పిందెల మీద మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతు సోదరులు సాఫ్ అనే మందును 2 గ్రాములు, స్ట్రెప్టోమైసిన్ 1 గ్రా లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలని తెలిపారు.

## కరీంనగర్ జిల్లా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా మూల కరుణాకర్ గౌడ్ నియామకం

**సూర్య, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



కరీంనగర్ జిల్లా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా మూల కరుణాకర్ గౌడ్ ను నియమిస్తూ తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా కరీంనగర్ జిల్లాలో కృషి చేయాలని వారికి తెలిపారు. తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ లకు రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాలోని వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## చారిత్రక దర్గాపై పరిణామాలపై స్పష్టనివ్వాలి

**- దర్గా డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ఎంఏ నసీర్**

**సూర్య, వేములవాడ**

వేములవాడలోని దర్గా హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ ప్రాంగణంలో జరుగుతున్న ఇటీవలి పరిణామాలపై దర్గా డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ఎంఏ నసీర్ ఆందోళన వ్యక్తం చేశారు.సుమారు 800 సంవత్సరాల చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఈ దర్గా వేములవాడ పట్టణంలో సామరస్యానికి ప్రతీకగా నిలిచిందనీ, పూర్తి పారదర్శకత, చట్టపరమైన విధానాల అనుసరణ అవసరం అన్నారు. సంబంధిత జిల్లా అధికారులు, వక్ఫ్ బోర్డు క్రింది అంశాలపై అధికారిక స్పష్టత ఇవ్వాలని కమిటీ వినమ్రంగా కోరుతోందన్నారు. ప్రాంగణంలో జరుగుతున్న చర్యలు ఏ చట్టబద్ధ అనుమతి లేదా ఉత్తర్వు ఆధారంగా జరుగుతున్నాయనీ,చారిత్రక స్థల పరిరక్షణకు తీసుకున్న చర్యలు ఏమిటనీ, వక్ఫ్ బోర్డు జారీ చేసిన మార్గదర్శకాలు అమల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు.ప్రజల్లో అపోహలు లేకుండా అధికారిక వివరణ విడుదల చేయాలని కమిటీ అభ్యర్థిస్తోందనీ, అవసరమైతే చట్టపరమైన మార్గంలోనే ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్తామని ఎంఏ నసీర్ తెలిపారు. ప్రజలు శాంతి, సామరస్యాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు,షూస్, స్టేషనరీ పంపిణీ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతి విద్యార్థులకు జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము ఏకరూప దుస్తులు,షూస్,స్టేషనరీ పంపిణీ చేసారు.మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా డి.ఈ.వో.ఓ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభంతో ప్రాథమిక విద్య మరింత బలోపేతం అవుతుందని,గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు ఎల్కేజీ,యూకేజీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమాన విద్యా అవకాశాలు కల్పించబడుతున్నాయని ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో,సమగ్ర ప్రణాళికలతో పనిచేస్తోందని వివరించారు.ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు,విద్యా సామగ్రి అందుబాటు లో ఉంచుతున్నట్లు తెలిపారు.ఏకరూప దుస్తులు,షూస్, స్టేషనరీ పంపిణీ ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.ఓ చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,సర్పంచ్ నల్లాల స్వామిరెడ్డి,ఎఎపిసి చైర్మన్ చిలుక విజయ, ఉపసర్పంచ్ చల్ల మహేష్ రెడ్డి,విడిసి చైర్మన్ చిలుక సంజీవ్,కార్యదర్శి నల్లాల శేఖర్,మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపెల్లి సతీష్,ఉపాధ్యాయులు కొంగరి సాయికృష్ణ,నాగిరెడ్డి రమేష్ రెడ్డి,పసుల సునీత, తల్లిదండ్రులు,గ్రామస్థులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాల ప్రకటనపై హర్షం

**సూర్య, జమ్మికుంట**



తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేస్తున్న నేపథ్యంలో జమ్మికుంట ప్రాంత ఉద్యమ కారులు కృతజ్ఞతలు తెలిపారు జమ్మికుంట లో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమారస్వామి మాట్లాడు తూ.. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాదులో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ఉద్యమ కారులను ఈ నెలలోనే తీపి కబురు వినిపిస్తామని చెప్పడం అభినందనీ యం అన్నారు హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారులు ఇచ్చిన పిటిషన్ పై హైకోర్టులో ఇంటి స్థలాలు, పెన్షన్ జడ్జిమెంట్ అనుకూలంగా రావడం శుభసూచికం అని తెలిపారు,,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి తీర్పు రావడం పై తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల కు ఇంకా రావాల్సిన పథకాలు ఒక్కొకటి త్వరలో ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమార్ స్వామి, పాకాల మల్లారెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైకుంఠం, ప్రధాన కార్య దర్శి శ్యామ్ రావు, బాబురావు, మిల్కూరు మల్లారెడ్డి, నాగిరెడ్డి, కూనమల్ల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లాడి మల్లారెడ్డి,నీల నాగరాజు, కనవేని సతీష్, అక్కపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీటు బెల్ట్ ప్రాణాలకు రక్షణ కవచం

**- ప్రాణం మీది.. భద్రత బాధ్యత మాది**

**- ట్రాఫిక్ సిఐ మోడెమ్ సురేష్**

**- రహదారి భద్రతపై వాహనదారులకు ప్రతిజ్ఞా పాఠాలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ ంలోని తిప్పాపురం చౌరస్తాలో ట్రాఫిక్ సిఐ మోడెమ్ సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రాణ నష్టం తగ్గించడానికి సీటు బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వాహనదారులకు వివరించారు. ఇది కేవలం నిబంధన మాత్రమే కాదని, డ్రైవర్ కుటుంబ భవిష్యత్తుకు భద్రత అని పేర్కొన్నారు.ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని కారు వాహనదారు లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు వేములవాడ టౌన్ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాగినేడు అభివృద్ధికి అల్ట్రాటెక్ సంస్థ హామీ ....

## - యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సర్పంచ్ సోమకుమార్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాగినేడు గ్రామ అభివృద్ధిలో భాగంగా బసంత్ నగర్ లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి ని శనివారం గ్రామ సర్పంచ్ సోమకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వారికి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించిన యూనిట్ హెడ్, సర్పంచ్ సోమకుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.

**- వినతి పత్రం అందజేత...**

గ్రామంలో గతంలో సంస్థ నిర్మించిన రామాలయ



పునరుద్ధరణ (రంగులు, ఫ్లోరింగ్ పనులు) మరియు తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలను తిరిగి చేపట్టాలని కోరుతూ సర్పంచ్ వినతి పత్రం అందజేశారు. యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ రాగినేడు గ్రామానికి తమ సంస్థతో ఉన్న పూర్వపు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సామాజిక బాధ్యత (జూ=) కింద రామాలయం మరియు వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ పనులను త్వరలోనే చేపడతామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి అల్ట్రాటెక్ యాజమాన్యం ముందుకు రావడం పట్ల సర్పంచ్ సోమకుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, యువకులు మరియు ఫ్యాక్టరీ అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

25వ తేది బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవా లని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యా ర్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపా లని సూచించారు.విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మన జిల్లాకు , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## అవిశ్రాంత ఉద్యోగి బొమ్మిడి భద్రయ్య మృతి...

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీకి చెందిన బొమ్మిడి భద్రయ్య(89) అవిశ్రాంత ఉద్యోగి,ఉద్యోగుల సంఘం మాజీ నాయకులు మంగళవారం ఉదయం ఆయన ఎల్ఎండి (అలుగునూర్)లోని ఆయన స్వగృ హంలో తుది శ్వాస విడిచారు. ఎల్ఎండి కాలనీ లోని ఇరిగేషన్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా గతంలో వివిధ హోదాల్లో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, డిఎం,ట్రేసర్స్ అసోసియేషన్ ఉద్యోగ సంఘాలకు అధ్యక్ష,కార్యదర్శిగా వివిధ హోదాలో ఉద్యోగ పదవి బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా రిటైర్డ్ ఎంప్లాయిస్ కు అధ్యక్షులుగా నాయకత్వం వహించడం జరిగింది. మధ్యాహ్నం ఆయన భౌతిక గాయానికి అంత్యక్రి యలు నిర్వహించడం జరి గింది. బొమ్మిడి భద్రయ్య మృతి పట్ల ప్రజాప్ర తినిధులు నాయకులు, అవిశ్రాంత,ఉద్యోగ సంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన భౌతిక గాయానికి ఘన నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## కుంభాభిషేక రజతోత్సవ ముగింపు వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీ ధర్మశాస్త్ర మందిర ద్వితీయ కుంభాభిషేక రజతోత్సవ వేడుకలు అత్యంత వైభ వంగా జరిగాయి.సిరిసిల్ల పట్టణంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమైన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో దేవస్థానం ప్రతితోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈనెల 22న ప్రారంభమైన ఈ వేడుకలు మంగళవారం సహస్ర కలశాభిషేకంతో కార్యక్రమం ముగిసింది.ఇట్టి వేడుకలు గుడిపాటి చంద్రశేఖర శర్మ,ఉన్ని కృష్ణన్ నంబుది చేతిలో మీదుగా జరిగాయి.వేలాది మంది భక్తులు ఇట్టి వేడుకలకు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. గత మూడు రోజులుగా ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతుండగా చివరి రోజు అయిన మంగళవారం రోజున వెయ్యి ఎనిమిది కలశములచే సహస్ర కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పెద్ద ఎత్తున సుహాసినిలు హాజరై ఇట్టి వేడుకలను విజయవంతం చేశారు.చివరి రోజు యజ్ఞం నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమంతో ఉత్సవాన్ని ముగించారు.ఇట్టి వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి ట్రస్ట్ చైర్మన్ సాగర్ గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జిల్లా సర్పంచ్ల ఫోరం నాయకుడు ఆర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు , లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో అభిమానం సంపాదించుకున్న నాయకుడు శ్రీనుబాబు అని కొనియాడారు. ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని కోరారు. రానున్న రోజుల్లో పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీను బాబు కృషి ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, పన్నూరు సర్పంచ్ మహేష్,తోటగోపాయ్యపల్లి సర్పంచ్ రమేష్, నగరంపల్లి సర్పంచ్ శ్రీలత, నాగారం సర్పంచ్ శ్రీదేవి రెడ్డి, కన్నాల సర్పంచ్ గట్టయ్య తదితరు సర్పంచులు పాల్గొన్నారు.

## స్కూల్ వాహనాలపై ఆర్టీఏ అధికారుల మెరుపుదాడులు

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్కూల్ పిల్లలను రవాణా చేసే వాహనాలపై రవాణా శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశాల మేరకు, కొనరావుపేట మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహన పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్ వంటి కీలక పత్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి మాట్లాడుతూ,.. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేదని స్పష్టం చేశారు. వాహన యజమానులు, డ్రైవర్లు తప్పనిసరిగా టాక్స్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని సూచించారు. డ్రైవర్లు యూనిఫాం ధరించాలి, విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించరాదని హెచ్చరించారు.అధిక లోడుతో నడిచే సరుకు రవాణా వాహనాలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేస్తామని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో మోటారు వాహన తనిఖీ అధికారి వంశీధర్, సహాయక అధికారులు పృథ్వీరాజ్ వర్మ, రజని, కానిస్టేబుళ్లు రమ్య, సౌమ్య, ప్రశాంత్, ఎల్లేష్ పాల్గొన్నారు.



## అడ్రియాల గని ఫోర్త్ ప్యానెల్ లో బొగ్గు ఉత్పత్తి పై దృష్టి సారించండి

### - డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల గనిలో ఫోర్త్ ప్యానెల్ లో బొగ్గు ఉత్పత్తి పై దృష్టి సారించాలని డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. మంగళవారం అడ్రియాల గనిలో ఆయన పర్యటించారు. 3వ ప్యానెల్ లోని భారీ యంత్రాలను ఫోర్త్ ప్యానెల్ లోకి త్వరితగతిన తరలించాలని సూచించారు. 3వ ప్యానెల్ లో 145 హైడ్రాలిక్ సపోర్ట్ లు ఉండగా ఇప్పటికే 55 హైడ్రాలిక్ సపోర్ట్ లను 4వ ప్యానెల్ కి తరలించామని అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. గ్యాస్ ప్రాబ్లం వల్ల ప్యానెల్ ప్రారంభం ఆలస్యం అయిందని ఆయన తెలిపారు. అదే విధంగా గనిలో జరుగుతున్న వివిధ పనుల గురించి డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ చర్చించారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏజెంట్ కోడేం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురాం, మేనేజర్ హస్తి పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్ కటకం కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన బోనాల

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కిష్టంపల్లె పరిధిలోని పేద కుటుంబానికి చెందిన సాగర్ల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈయన మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల తో పాటు రూ.2564/- ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, కావేటి కిషన్, కుక్క వరప్రసాద్, బోనగాని మల్లేష్, రాజు దేవేంద్ర, ఆకుల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ లో ఈ నెల 27వ తేదీన సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బి.అశోక్ అన్నారు. ఈ సందర్భంగా 8వ కాలనీ లోని ఐఎఫ్టీయూ కార్యాలయంలో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బి.అశోక్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలకులు, ఫ్యూడల్ ప్రభువులు, సంస్థానాధీశులు,స్థానిక రాజులు కొనసాగించిన నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అన్నారు. దున్నేవాడికే భూమి కావాలనే నినాదంతో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించి పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ పంచిపెట్టిందని అన్నారు. పార్లమెంటరీ పంథాకు,రివిజనిజానికి వ్యతిరేకంగా 1969.ఏప్రిల్ 22న మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జన్మదినం రోజున సిపిఐ (ఎంఎల్) ఆర్భించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు రామగిరి మదనమ్మ ,ఈ.లింగయ్య, కే.రాజేశ్వరి, ఎస్.నాగరాజు, గుడిసెల బానయ్య, జీ.స్వామి, శివరాత్రి లింగయ్య, అక్కపాక రాయమల్లు, జి.కొమురమ్మ, రజిత, పెద్ద లక్ష్మి, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

